తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

12 ఆగష్టు 2024

సంపుటి : 02

సంచిక : 67

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## పట్టు కోసం బీజేపీ తంటాలు

రాజ్యసభలో మెజారిటీకి బీజేపీ తంటా

న్యూఢిల్లీ

లోక్‌సభలో సాధారణ మెజారిటీకి ఆమడ దూరంలో నిలిచి మిత్రపక్షాల మద్దతుపై ఆధారపడుతున్న బీజేపీ, ఇప్పుడు రాజ్యసభపై పట్టు కోసం తంటాలు పడుతోంది. కీలక బిల్లులను ఆమోదింపజేసుకోవడం కోసం ఎగువసభలో మెజారిటీ సాధించాలని ప్రయత్నిస్తోంది. సెప్టెంబరులో రాజ్యసభలోని 12 స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి. వీటిలో అత్యధిక స్థానాలను గెలుచుకొని, ఎగువసభలో ఆధిపత్యం చెలాయించేందుకు బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. వక్ఫ్ సవరణ బిల్లు సహా పలు కీలక బిల్లులు ఆమోదం పొందాలంటే రాజ్యసభలో మెజారిటీ సాధించడం బీజేపీకి -మిగతా 2 లో



## నా ఉద్వాసన వెనుక అమెరికా హస్తం

- విద్యార్థులు ప్రాణాలు కోల్పోతారనే వైదొలిగాను
- బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా

తరంగాలు న్యూఢిల్లీ:

తమ ప్రభుత్వ పతనానికి అమెరికా కారణమని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా వ్యాఖ్యానించారు. తన సన్నిహితులకు రాసిన లేఖలో ఆమె ఈ విషయం పేర్కొన్నట్లు మీడియా వెల్లడించింది. దేశంలో పాలన మార్పునకు అమెరికా పన్నాగం పన్నిందని, -మిగతా 2 లో

# రాష్ట్రానికి రూ.31532 కోట్ల పెట్టుబడులు

దాదాపు 30750 కొత్త ఉద్యోగాలు

19 కంపెనీలతో సంప్రదింపులు ఒప్పందాలు

విజయవంతంగా ముగిసిన అమెరికా పర్యటన

దక్షిణ కొరియాకు సీఎం రేవంత్ రెడ్డి



తరంగాలు-హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అమెరికా పర్యటన విజయవంతమైంది. వివిధ రంగాల్లో ప్రపంచంలో పేరొందిన భారీ కంపెనీలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఈ పర్యటనలో రూ.31532 కోట్ల పెట్టుబడులను సాధించి తెలంగాణ పెట్టుబడుల గమ్యస్థానంగా అమెరికాలోని పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్షించింది. అమెరికా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా ప్రకటించటం, -మిగతా 2 లో



## సాగునీరందించడమే కాంగ్రెస్ లక్ష్యం

మంత్రులు ఉత్తమ్, తుమ్మల, పొంగులేటి

సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్-2 ట్రయల్ రన్ విజయవంతం

తరంగాలు-ములకలపల్లి


సీతారామ ప్రాజెక్టుతో ప్రతి ఏడాది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 6 లక్షల ఎకరాలకు సాగునీరందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం కమలాపురం, పూసుగూడెంలోని ప్రాజెక్టు పంపుహౌస్-2కు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, -మిగతా 2 లో



## తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీ అన్యాయం చేస్తున్నాయి

తరంగాలు-సిద్దిపేట

ఆరు గ్యారంటీలతో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని, బీజేపీకి 8 సీట్లు ఇస్తే తెలంగాణకు గుండు సున్నా ఇచ్చిందని, ఆంధ్రా తీపి అయిందని, తెలంగాణ చేదు అయ్యిందా అని ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 229 మందికి రూ.56 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఎల్లప్పుడూ తమకు అందుబాటులో -మిగతా 2 లో



## మరో రెండు రోజులు వర్షాలు

ఏడు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్,

తెలంగాణలో మరో రెండ్రోజులపాటు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నిర్మల్, భూపాలపల్లి, ములుగు, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కొత్తగూడెం జిల్లాల్లో అకడకకడ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ -మిగతా 2 లో

## అదానీ విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ నీతి

రాహుల్‌గాంధీకి ఎక్స్‌వేదికగా కేటీఆర్ ప్రశ్న



తరంగాలు-హైదరాబాద్

అదానీ విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ నీతిని ప్రదర్శిస్తున్నదని, దీనిపై సమాధానం ఉన్నదా? అని కాంగ్రెస్ లోక్‌సభా పక్షనేత రాహుల్‌గాంధీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. అదానీ, సెబీ చైర్మన్ ఇటీవల భేటీ కావడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై రాహుల్‌గాంధీ సైతం ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు.పీఎం మోదీకి పలు ప్రశ్నలు సంధించారు. సెబీ సమగ్రత దెబ్బతిన్నదని, అదానీ అంశంలో జేపీసీ వేసేందుకు కేంద్రం ఎందుకు వెనకడుగు వేస్తున్నదని రాహుల్ ప్రశ్నించారు. ఆయా అంశాలను ఉటంకిస్తూ ఎక్స్‌వేదికగా కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. తెలంగాణలో అదానీ కోసం చురుగ్గా ప్రచారం చేస్తున్న సీఎం వల్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి కూడా రాజీ పడిందని పేర్కొన్నారు. అదానీకి తెలంగాణలో రెడ్ కార్పెట్ స్వాగతం ఎందుకు -మిగతా 2 లో

## అదానీ గ్రూప్, సెబీ చీఫ్‌పై చర్యలు చేపట్టాలి

హిండెన్‌బర్గ్ నివేదికపై ప్రతిపక్షాల డిమాండ్

సెబీ చీఫ్ తప్పుకోవాలి : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో



తరంగాలు-న్యూఢిల్లీ

హిండెన్‌బర్గ్ రిసెర్చ్ తాజా నివేదిక దేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. అదానీ గ్రూపులో సెబీ ఛైర్‌పర్సన్, ఆమె భర్త వాటాలు కొనుగోలు చేశారంటూ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణ నేపథ్యంలో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. అదానీ గ్రూపుపై సెబీ జరుపుతున్న విచారణలో పరస్పర విరుద్ధ ప్రయోజనాలు ఉన్నాయని, వాటిని తొలగించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అదానీ -మిగతా 2 లో

## హైదరాబాద్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ విస్తరణ

ఏఐ ఆధారిత డాటా సెంటర్‌పై మంత్రి దుద్దిళ్లతో చర్చలు

బీఆర్ఎస్ హయాంలోనే పెరిగిన కంపెనీ కార్యకలాపాలు



హైదరాబాద్,

అమెజాన్ కంపెనీ హైదరాబాద్‌లో తన డాటా సెంటర్‌ను విస్తరించేందుకు ముందుకొచ్చింది. అమెరికా పర్యటనలో ఉన్న పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కంపెనీ వెబ్ సర్వీసెస్ డాటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్, కంపెనీ ప్రతినిధులు ఆదివారం సమావేశమయ్యారు. -మిగతా 2 లో

# రాష్ట్రానికి రూ.31532 కోట్ల పెట్టుబడులు

(మొదటి తరువాయి)

హైదరాబాద్ 4.0 సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులకు భారీ స్పందన లభించింది. ఈ పర్యటనలో దాదాపు 19 కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు అవగాహన ఒప్పందాలు చేసుకున్నాయి. దీంతో రాష్ట్రంలో 30750 కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి ప్రభుత్వ అధికారుల బృందం ఈనెల 3న అమెరికా పర్యటనకు బయలుదేరింది. సీఎం నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాలో దాదాపు యాభైకి పైగా బిజినెస్ మీటింగ్స్, మూడు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొంది. ప్రధానంగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటీ ఎలక్ట్రానిక్ రంగాల్లో ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకునేందుకు కంపెనీలు అమితమైన ఆసక్తిని ప్రదర్శించాయి. ఈ పర్యటనలో ప్రపంచంలో పేరొందిన కాగ్నిజెంట్, చార్లెస్ స్క్వాబ్, ఆర్సీసియం కార్నింగ్, అమెజాన్, జొయిటిస్, హెచ్సీఏ హెల్త్ కేర్, వివింట్ ఫార్మా, థర్మో ఫిసర్, ఆరమ్ ఈక్విటీ, ట్రైజిన్ టెక్నాలజీస్, మోనార్క్ ట్రాక్టర్ కంపెనీలు రాష్ట్రంలో విస్తరణకు, కొత్త కేంద్రాలు నెలకొల్పేందుకు సంసిద్ధతను వ్యక్తం చేశాయి. వీటితో పాటు హైదరాబాద్‌లో తమ డేటా సెంటర్ విస్తరణకు అమెజాన్ తీసుకున్న నిర్ణయం ఈ పర్యటనలో చెప్పుకోదగ్గ మైలు రాయిగా నిలిచింది. ఈ పర్యటనలో యాపిల్, గూగుల్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలతో, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులతోనూ చర్చలు జరిపింది. శనివారం అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకుని సీఎం రేవంత్‌రెడ్డి దక్షిణ కొరియాకు బయలుదేరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తమ బృందం అమెరికా పర్యటనపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రపంచంలో పేరొందిన కంపెనీలతో సంప్రదింపులు, చర్చలతో తెలంగాణ ప్రభుత్వం సరికొత్త భాగస్వామ్యానికి నాంది పలికిందన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ నుంచి ఫ్యూచర్ సిటీ నిర్మించేందుకు తమ ప్రభుత్వం ఎంచుకున్న ప్రణాళికలకు అమెరికాలోని పారిశ్రామికవేత్తల నుంచి భారీ మద్దతు లభించిందని తెలిపారు. తెలంగాణ లక్ష్యాలకనుగుణంగా, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేలా ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు సిద్ధం కావడం మరో ముందడుగు అన్నారు. అమెరికా వ్యాపార సామ్రాజ్యానికి తెలంగాణను సరికొత్తగా పరిచయం చేయగలిగామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాల పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను, ప్రభుత్వం అందించే సహకారాన్ని చాటిచెప్పేందుకు ఈ పర్యటన సత్ఫలితాలను అందించిందని చెప్పారు. దీని ప్రభావంతో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తటంతో పాటు అపారమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనే ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీ అన్యాయం చేస్తున్నాయి

(మొదటి తరువాయి)

ఉంటానని తెలిపారు. పింఛను రాక అవ్వతాతలు అరిగోస పడుతున్నారని, రైతు బంధు రాక రైతులు ఆందోళన చెందుతున్నారని, నిరుద్యోగ యువతను ఉద్యోగాల పేరిట మోసం చేసిందని ఆరోపించారు. కేసీఆర్ ఆడపిల్ల పెండ్లికి కళ్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలు, బిడ్డ ప్రసవానికి పోతే కేసీఆర్ కిట్ వస్తుండే, కానీ లక్ష రూపాయలు తులం బంగారం ఇస్తా అని ప్రగల్బాలు పలికి.. అధికారంలోకి వచ్చాక తులం బంగారం తుస్‌మనిపించారని, ఇచ్చే లక్ష రూపాయలు.. రాక 8 నెలలు అవుతుందని అన్నారు. కేసీఆర్ రైతు బంధు పేరుతో కేసీఆర్ రూ. 5 వేలు ఇస్తే.. దాన్ని భరోసా కింద మార్చి రూ.7,500 ఇస్తామని గొప్పలు చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. మహిళకు ఇస్తామన్న రూ.2500 ముచ్చట లేదని అన్నారు. మద్యంపై గతేడాది కంటే రూ.7,300 కోట్లు బడ్జెట్ ఎందుకు పెంచారని ప్రశ్నించారు. మేడిగడ్డలో రెండు పిల్లర్స్ కూలిపోతే కాళేశ్వరం మొత్తం కూలి పోయిందన్నారని, కాళేశ్వరం కూలిపోతే రంగనాయక సాగర్‌లోకి నీళ్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. త్వరలోనే సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి చెరువు, కుంటను గోదావరి జలాలతో నింపుతామని తెలిపారు. సిద్దిపేట జిల్లా, గోదావరి జలాలు, రైలు, మెడికల్ కాలేజ్ అన్ని కేసీఆర్, బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమయ్యాయని స్పష్టంచేశారు. తమది సిద్దిపేటని గర్వంగా చెప్పుకొనే అభివృద్ధిని చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అదానీ గ్రూప్, సెబీ చీఫ్‌పై చర్యలు చేపట్టాలి

(మొదటి తరువాయి)

గ్రూప్ కుంభకోణాలపై, సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బుచ్ క్రోనీ క్యాపిటలిజంపై తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశాయి. హిండెన్‌బర్గ్ నివేదికపై వెంటనే దర్యాప్తు చేపట్టకుండా మోడీ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. 'అదానీ గ్రూప్ అనేక అవకతవకలకు పాల్పడుతున్నప్పటికీ దర్యాప్తు విషయంలో సెబీ ఆసక్తి చూపకపోవడానికి కారణం ఏమిటో ఇప్పుడు అర్థమైంది. దీనిని సుప్రీంకోర్టు నిపుణులు కూడా గమనించలేకపోయారు. గత సంవత్సరం జనవరిలో అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ ఓ నివేదికను వెలువరించింది. ఈ గ్రూపు జరిపిన 13 అనుమానాస్పద లావాదేవీలపై దర్యాప్తు చేస్తున్నామని సుప్రీంకోర్టు నిపుణుల కమిటీకి సెబీ తెలిపింది. అయితే ఇప్పటికీ అది పూర్తి కాలేదు. ఆగస్ట్ 12వ తేదీ వరకూ పార్లమెంట్ సమావేశాలు జరుగుతాయని మోడీ ప్రభుత్వం తొలుత చెప్పింది. అయితే 9వ తేదీ నాడే సమావేశాలను నిరవధికంగా వాయిదా వేశారు. దీనికి కారణమేమిటో ప్రజలకు ఇప్పుడు అర్థమవుతోంది' అని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ ఎత్తిపొడిచారు. సెబీ చీఫ్, ఆమె భర్తపై హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై కూలంకషంగా దర్యాప్తు జరపాలని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ డిమాండ్ చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు సంతృప్తికరమైన వివరణలు ఇవ్వాలని, లేకుంటే దర్యాప్తు జరపాలని ఆయన కోరారు. అదానీ గ్రూపులో సెబీ చీఫ్ పెట్టుబడుల వ్యవహారాన్ని చూస్తుంటే క్రోనీ క్యాపిటలిజం స్పష్టంగా కన్పిస్తోందని తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మహువా మొయిత్రీ తెలిపారు. సెబీ చీఫ్‌పై ఈడీ, సీబీఐ దర్యాప్తు జరుపుతాయా అని ఆమె ప్రశ్నించారు. గతంలో అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను పునఃసమీక్షించాలని సుప్రీంకోర్టును కోరారు. అదానీ గ్రూపు కంపెనీల వివరాలు కోరుతూ సెబీకి గతంలో తాను లేఖ రాశానని, అయితే దానికి ఆ సంస్థ ఎందుకు సమాధానం ఇవ్వలేదో ఇప్పుడు అర్థమవుతోందని శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) నాయకురాలు ప్రియాంక చతుర్వేది వ్యాఖ్యానించారు. హిండెన్‌బర్గ్ నివేదిక చూస్తుంటే ఈ వ్యవహారంలో సెబీ చీఫ్ ప్రమేయం ఉన్నట్లు కన్పిస్తోందని అదే పార్టీ ప్రతినిధి ఆనంద్ దూబే అన్నారు. ఇప్పుడు ఎవరు విచారణ జరుపుతారన్నదే ప్రశ్న అని అంటూ పార్లమెంట్ సమావేశాలను ముగించిన తీరు చూస్తుంటే ఏదో తప్పు జరిగినట్లు కన్పిస్తోందని చెప్పారు.

# అదానీ విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ నీతి

(మొదటి తరువాయి)

పలుకుతున్నారని, ఆ ద్వంద్వ ప్రమాణాలపై సమాధానం ఉన్నదా? అని రాహుల్‌గాంధీని ప్రశ్నించారు. అదానీ, రేవంత్‌రెడ్డి ఉన్న ఫొటోను కూడా షేర్ చేశారు. సెబీ చీఫ్ అదానీతో భేటీ కావడం షాకింగ్‌గా ఉన్నదని విస్మయం వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉండే ఏజెన్సీ ద్వారా దర్యాప్తు చేయాల్సిన అవసరమున్నదని అభిప్రాయపడ్డారు.

# హైదరాబాద్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ విస్తరణ

(మొదటి తరువాయి)

తెలంగాణలో డాటా సెంటర్ కార్యకలాపాలపై చర్చించారు. కాగా బీఆర్‌ఎస్ హయాంలోనే తెలంగాణలో అమెజాన్ కంపెనీ కార్యకలాపాలను భారీగా విస్తరించింది. ప్రపంచంలోనే అమెజాన్‌కు చెందిన అతిపెద్ద కార్పొరేట్ భవనాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసుకున్న విషయం విదితమే. గతేడాది అమెజాన్ డెడికేటెడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్ 'అమెజాన్ ఎయిర్'ను ప్రారంభించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్‌కు సంబంధించి హైదరాబాద్‌లో మూడు డాటా సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లర్నింగ్ ఆధారిత సేవలతో కొత్త హైపర్ సేల్ డాటా సెంటర్‌తో తమ వ్యాపారాన్ని విస్తరించే ఆలోచనలను కంపెనీ ప్రతినిధులు మంత్రితో పంచుకున్నారు.

# పట్టు కోసం బీజేపీ తంటాలు

(మొదటి తరువాయి)

తప్పనిసరి. ఎగువసభలో ప్రస్తుతం ఉన్న 229 స్థానాలలో బీజేపీకి 87 మాత్రమే ఉన్నాయి. భాగస్వామ్య పక్షాలతో కలిపి ఎన్డీఏ బలం 105కు చేరింది. ఆరుగురు నామినేటెడ్ సభ్యులు ఎలాగూ అధికార పక్షానికే ఓటు వేస్తారు కనుక ప్రభుత్వ పక్షాన 111 మంది సభ్యులు ఉంటారు. సాధారణ మెజారిటీకి 115 మంది సభ్యుల మద్దతు అవసరమవుతుంది. అంటే ప్రస్తుతం మెజారిటీకి ప్రభుత్వం నాలుగు స్థానాల దూరంలో ఉంది. కాంగ్రెస్‌కు 26 మంది సభ్యులు ఉండగా మిత్రపక్షాల బలం 58. అంటే ఇండియా కూటమి మొత్తం బలం 84. ఇక వైసీపీకి చెందిన 11 మంది, బీజేడీకి చెందిన 8 మంది ఏ కూటమికీ చెందరు. తొమ్మిది రాష్ట్రాల నుండి 12 స్థానాలకు వచ్చే నెల 3వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. జమ్మూకాశ్మీర్ నుండి నలుగురు ఎగువసభకు ఎన్నిక కావాల్సి ఉంది. అయితే అక్కడ శాసనసభ లేకపోవడంతో ఎన్నికలు జరగవు. దీంతో రాజ్యసభ సభ్యుల సంఖ్య 241కి తగ్గుతుంది. రాజ్యసభలో మొత్తం 245 స్థానాలు ఉన్నాయి. కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా సహా పలువురు రాజ్యసభ సభ్యులు లోక్‌సభకు ఎన్నిక కావడంతో ఎగువసభలో వారి స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మొత్తంమీద ఎగువసభలో 10 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. తెలంగాణ, ఒడిషా రాష్ట్రాల నుండి రెండు స్థానాలకు ఉప ఎన్నికలు జరగాల్సి ఉంది. బీఆర్‌ఎస్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరి, తన సభ్యత్వానికి రాజీనామా చేశారు. అలాగే ఒడిషాలో బీజేడీ ఎంపీ మమతా మొహంతా తన రాజ్యసభ స్థానానికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. దీంతో ఆ స్థానం కూడా ఖాళీ అయింది. గోయల్, సోనోవాల్, సింధియాతో పాటు రాజ్యసభ సభ్యులైన కామాఖ్య ప్రసాద్ తాసా (బీజేపీ), మిషా భారతి (ఆర్జేడీ), వివేక్ ఠాకూర్ (బీజేపీ), దీపేందర్ సింగ్ హూడా (కాంగ్రెస్), ఉదయన్‌రాజె భోస్లే ( బీజేపీ), కేసీ వేణుగోపాల్ (కాంగ్రెస్), విప్లవ్ కుమార్ దేవ్ (బీజేపీ) లోక్‌సభకు ఎన్నికవడంతో ఆ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి.

# నా ఉద్వాసన వెనుక అమెరికా హస్తం

(మొదటి తరువాయి)

అవకాశం దొరికితే తన ప్రసంగంలో ఈ విషయాన్ని వెల్లడించే దానినని హసీనా తెలిపారు. కోటాను వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన రాజకీయ వివాదంగా మారడంతో షేక్ హసీనా రాజీనామా చేసి, దేశాన్ని విడిచి భారతదేశం వచ్చిన సంగతి తెలిసిందే. "మృతదేహాల ఊరేగింపులను చూడకూడదని నేను రాజీనామా చేశాను. విద్యార్థుల శవాలపై అధికారంలోకి రావాలని వారు కోరుకున్నారు. కానీ నేను దీనిని అనుమతించలేదు. సెయింట్ మార్టిన్ దీవి సార్వభౌమాధికారాన్ని అమెరికాకు అప్పగించి, బంగాళాఖాతంలో తన ఆధిపత్యాన్ని నెలకొల్పేందుకు అనుమతి ఇచ్చి ఉంటే నేను అధికారంలో ఉండగలిగేదాన్ని. దయచేసి ఛాందసవాదుల వల్ల తప్పుదోవ పట్టవద్దని నా దేశ ప్రజలను నేను అభ్యర్థిస్తున్నాను." అని వెల్లడించని ప్రసంగంలో పేర్కొన్నారు. బంగ్లాదేశ్ దక్షిణభాగంలోని సెయింట్ మార్టిన్ ద్వీపం విస్తీర్ణం మూడు చదరపు కిలోమీటర్లు. ఇది బంగాళాఖాతం ఈశాన్య భాగంలో ఉంది. "నేను ఇంకా దేశంలో ఉండి ఉంటే, ఎక్కువ మంది ప్రాణాలు పోయేవి. మరిన్ని వనరులు, ప్రజా ఆస్తులు దెబ్బతినేవి. అందుకే వైదొలగాలనే కఠిన నిర్ణయాన్ని తీసుకున్నాను. మీరే నా బలం. మీరు నన్ను కోరుకోలేదు కాబట్టి వెళ్లిపోయాను' అని పేర్కొన్నారు. నిరసన తెలుపుతున్న విద్యార్థులను తాను ఎప్పుడూ రజాకార్లు అని పిలవలేదని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థులను రెచ్చగొట్టడానికి తన వ్యాఖ్యలను వక్రీకరించారని, పూర్తి వీడియోను చూడాలని ఆమె అభ్యర్థించారు. 'అవామీ లీగ్‌కు చెందిన పలువురు నాయకులు హత్యకు గురయ్యారని, కార్యకర్తలు వేధింపులకు గురవుతున్నారని, వారి ఇళ్లను తగులబెట్టారని వార్తలు వస్తున్నాయి. అవి చూసి నా గుండె రోదిస్తున్నది. అల్లా దయతో నేను త్వరలో తిరిగి వస్తాను. సవాళ్లతో పోరాడిన తర్వాత అవామీ లీగ్ మళ్లీ నిలబడేలా చేస్తాను. బంగ్లాదేశ్ భవిష్యత్తు కోసం అల్లాను ప్రార్థిస్తున్నాను. నా గొప్ప తండ్రి కలలు కన్న, దాని కోసం కృషి చేసిన దేశం. నా తండ్రి, కుటుంబం తమ ప్రాణాలను అర్పించిన దేశం." అని మాజీ ప్రధాని షేక్ హసీనా లేఖలో తెలిపారు.


# సాగునీరందించడమే కాంగ్రెస్ లక్ష్యం

(మొదటి తరువాయి)

పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి ఆయన స్విచ్ ఆన్ చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉత్తమ్ మాట్లాడుతూ.. 2028 ఆగస్టు 15 నాటికి ఆయకట్టులోని ప్రతి ఎకరానికి నీరు ఇస్తామని వెల్లడించారు. సీతారామ ప్రాజెక్టులో పూసుగూడెం పంపుహౌస్ ట్రయల్‌రన్ విజయవంతమైందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఈరోజు చారిత్రాత్మకమైన రోజని, ఇది చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే ఈ ప్రాజెక్టుకు 60 టీఎంసీల నీటి కేటాయింపు జరిగిందని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, ఎంత ఖర్చు అయినా ఈ ప్రాజెక్టు విషయంలో వెనకడుగు వేసేదేలేదన్నారు. సీతారామ ప్రాజెక్టు వైరా ప్రాంత రైతులకు వరంగా మారనుందని తెలిపారు. గోదావరి జలాలు ఖమ్మం జిల్లాలో పారుతుంటే ఆనందంగా ఉందన్నారు. సీతారామప్రాజెక్టులోని 2,3 లిఫ్ట్ ఇరిగేషన్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15న ప్రారంభిస్తారని తెలిపారు. మరోవైపు పంద్రాగస్టు నాడే రూ.2లక్షల రుణమాఫీ ప్రకటిస్తామన్నారు.

బీఆర్‌ఎస్ పాలకుల రీ డిజైన్ పేరుతో రూ.8వేల కోట్లు వృథా : మంత్రులు తుమ్మల, పొంగులేటి గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలకులు రీడిజైన్ పేరుతో రూ.8వేల కోట్లు వృథా చేశారని, అయినా పనులు నత్తనడకన సాగాయని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. భద్రాచలం పరిసర ప్రాంత నియోజకవర్గాల రైతులకు కూడా ఈ ప్రాజెక్టు నుంచి నీళ్లు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా మారుతుందని, వ్యవసాయ సాగు సైతం విస్తరిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. పంపుహౌస్‌ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువలు త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సీతారామ మూడు పంపుహౌస్‌లు ప్రారంభమవ్వు తుండటం సంతోషంగా ఉందన్నారు. మంత్రి ఉత్తమ్‌కి ఉమ్మడి జిల్లా రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే పాలేరు వరకు గోదావరి జలాలు పారతాయని వెల్లడించారు.

# మరో రెండు రోజులు వర్షాలు



(మొదటి తరువాయి)

చేసింది. హైదరాబాద్‌లో ఉదయం ఆకాశం మేఘావృతమై, సాయంత్రం తర్వాత జల్లులు కురవవచ్చని అధికారులు తెలిపారు. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని కుమ్రంభీం, మహబూబాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి, మహబూబ్‌నగర్, మంచిర్యాల, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. కుమ్రంభీం జిల్లా తిర్యాలలో 5.65 సెం.మీ, మహబూబాబాద్ జిల్లా గార్లలో 5.47, జగిత్యాల జిల్లా పెగడపల్లిలో 4.95, సూర్యాపేట జిల్లా అనంతగిరిలో 4.26, పెద్దపల్లి జిల్లా ధర్మారంలో 4.58, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో 4.02, యాదాద్రి-భువనగిరి జిల్లా ఆత్మకూర్-ఎంలో 3.85, మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో 3.67, మంచిర్యాల జిల్లా జైపూర్‌లో 3.62, సిద్దిపేట జిల్లా నంగనూర్‌లో 3.42 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైంది.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# అందరి ఐకమత్యంతోనే మిర్యాలగూడ పచ్చదనం సాధ్యం






## -ఎమ్మెల్యే-బి ఎల్ ఆర్

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ మండలం అలగడప నందు గల ఈద్గా పరిసరాలలో నేను నా మిర్యాలగూడ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ముస్లిం మైనారిటీ సోదరులు మరియు మత గురువులతో కలసి 2వేల మొక్కలు నాటే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ విచ్చేసారు. మొక్కలు నాటిన అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో భవిషత్తు తరాల బాగు కోసం మొక్కలు నాటడం చాలా అవసరం.. ప్రస్తుతం ఉన్న పర్యావరణ పరిస్థితులకు భవిషత్తు లో ఉండబోయే పరిస్థితులను తట్టుకునేందుకు మొక్కల పెంపకం ఒక్కటే మార్గం అందుకే మిర్యాలగూడ నియోజకవర్గంలోని ప్రతీ పౌరుడు, కుల, మత, రాజకీయ విబేధాలు లేకుండా ప్రతూక్కరం బాధ్యతగా ఐకమత్యంతో మిర్యాలగూడ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది... ఈ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ వారు 25వేల మొక్కలు నాటేందుకు ముందుకు వచ్చారు.. అలాగే ముస్లిం, మైనారిటీ సోదరులు 2వేల మొక్కలు నాటుతున్నారు .. అలాగే డాక్టర్స్ కూడా ముందుకు వస్తున్నారు .. ఇలాగే సకల జనులు కదిలి రావాలి .. మొక్కలు నాటడం మాత్రమే కాదు వాటి సంరక్షణ చూసుకుంటే భవిష్యత్తులో మనని అవే కాపాడతాయని అన్నారు.. అనంతరం నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు ప్రకటించినా ఆ కార్యక్రమాలు మిర్యాలగూడ లో ముందే ఎమ్మెల్యే నిర్వహించారు అని ప్రజలు చెప్తుంటే చాలా సంతోషంగా ఉండేది.. ఇలాంటి సామాజిక బాధ్యత కలిగిన శాసనసభ్యులు దొరకడం మీ అందరి అదృష్టం అని అన్నారు.. వారు చెప్పినట్టుగా భవిషత్తు మిర్యాలగూడ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటి ఐకమత్యంతో పనిచేయాలి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శిగా ఉబ్బపల్లి నాగరాజు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ నియోజకవర్గం, మిర్యాలగూడ మున్సిపాలిటీ గాంధీనగర్ కి చెందిన ఉబ్బపల్లి నాగరాజు ని,నల్గొండ యస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు పెరిక మునికుమార్, జిల్లా కార్యదర్శి గా నియమించడం జరిగింది..వారు మాట్లాడుతూ ఉబ్బపల్లి నాగరాజు బీజేపీ దళిత మోర్చా మిర్యాలగూడ పట్టణ అధ్యక్షునిగా బిజెపి ఉపాధ్యక్షుడిగా గతంలో పని చేశారు, విద్యావంతుడు,మంచి తనానికి మారు పేరు, స్నేహ స్వభావి, కమిటీమెంట్ వున్న కార్యకర్త అని చెప్పడం జరిగింది .ఉబ్బపల్లి నాగరాజు మాట్లాడుతూ నామీద నమ్మకంతో జిల్లా యస్ సి మోర్చా కార్యదర్శిగా జిల్లా కమిటీలో అవకాశం కల్పించినందుకు జిల్లా అధ్యక్షులు పెరిక ముని కుమార్ కి,సీనియర్ రాష్ట్ర నాయకులు పోతేపాక మసాంబయ్య కి,బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కి మరియు నా ఎన్నికకు సాకారంచిన జిల్లా నాయకులకు,మా మిర్యలగూడ నియోజకవర్గ నాయకులకు పేరు పేరునా ధన్యవాదములు తెలియజేసారు.అలాగే నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని యస్ సి ప్రజల సమస్యల మీద,పార్టీ బలోపేతం మీద కష్టపడి పని చేస్తానని తెలియజేశారు.

## శ్రీ ముత్యాలమ్మ పరమేశ్వరి అమ్మవారి బోనాల మహోత్సవంలో పాల్గొన్న

### -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

శ్రావణమాసం బోనాల సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ నందు శ్రీ ముత్యాలమ్మ పరమేశ్వరి అమ్మవారి బోనాల మహోత్సవంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు మంచిగా పంటలు పండాలని కోరుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**తరంగాలు కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి చెన్నారెడ్డి నగర్ లో జరిగిన అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల డివిజన్ లో నూతన రోడ్డు ప్రారంభం



**తరంగాలు కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి బృందావన్ కాలనీ,ఎం.ఎన్ రెడ్డి నగర్,ఆర్యసమాజ్ వద్ద నూతనంగా మంజూరు అయిన నిర్మించబడ్డ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రోడ్ ని ప్రారంభించిన బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో అశోక్ గౌడ్, మేక ఉమా, సురేందర్ రెడ్డి, ఝాన్సీ, ప్రభాకర్ రెడ్డి, చక్రి, నాగేశ్వర్ రావు, విశ్వరుపా చారీ, నవీన్ రెడ్డి, మన్మథ్ రెడ్డి, తక్వీర్, మేక ఉమా, కృష్ణ మూర్తి, కూన మహేష్ గౌడ్, మానస్, మహేష్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లంపాడులో ఉచిత వైద్యశిబిరం

### -ప్రారంభించిన మంత్రి పొంగులేటి ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రూరల్ :**

తల్లంపాడు కాంగ్రెస్ గ్రామ కమిటీ, బిగ్ టీవీ, శ్రీ రక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం శ్రీ రక్ష హాస్పిటల్ వైద్యబృందం స్థానికులకు వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..సీజనల్ వ్యాధుల కాలం కావడంతో



ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే.. వైద్యశాఖ అధికారులను అప్రమత్తం చేశారని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు సమీప ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కుమ్మరి అంబేద్కర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివారెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం పెద్ద తండా లో టెంపుల్ సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాదచారులు సేద తీరేందుకు బల్లాలను ఏర్పాటు చేయగా ఆ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామసహాయం నరేష్ రెడ్డి, రామ్మూర్తి నాయక్, హరి తదితరులు పాల్గొన్నారు.

## డూవూప్ ఇంటీరియర్ డిజైనర్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే



**తరంగాలు కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలోని హై టెన్షన్ లైన్ లో రమేష్,సకృదేవ్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "డూవుప్" ఇంటీరియర్ డిజైన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ చేపట్టిన ఇంటి నిర్మాణానికి మరింత అందాన్ని ఇచ్చేది ఇంటీరియర్ డిజైనర్లు అని, నేటి రోజుల్లో ఇంటీరియర్ డిజైన్ అనేది వ్యాపార రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, కుంటి మల్లేష్, పులి మహేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## 'లిటిల్ సోల్జర్స్ కిడ్స్" ఫోటో స్టూడియో ప్రారంభించిన ఎమ్మెల్యే...



**తరంగాలు కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ సూర్య నగర్ నందు ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "లిటిల్ సోల్జర్స్ కిడ్స్ ఫోటో స్టూడియో" ను ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ "జీవితంలోని మధురస్మృతులను పది కాలాలపాటు పదిలంగా ఉంచేది ఫోటోగ్రఫీ" అని అన్నారు. అందులో పిల్లల కోసం వినూత్న సెట్టింగులను ఏర్పాటు చేస్తూ చేసే ఫోటోగ్రఫీ కొత్త ట్రెండ్ ను సృష్టించింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, సత్యనారాయణ యాదవ్, నజీర్, కిరణ్ యాదవ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


## బాచుపల్లి బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మైనంపల్లి హన్మంత్ రావు లు



**తరంగాలు కుత్బుల్లాపూర్**

బాచుపల్లి లోని పోచమ్మ ఆలయంలో నిర్వహించిన బోనాల పండుగలో మరియు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి కార్యాలయంలో నిర్వహించిన బోనాల మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ , మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావ్ లతో కలిసి పాల్గొని, అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా కోలన్ హన్మంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు కూన శ్రీశైలం గౌడ్, మైనంపల్లి హన్మంత్ రావు లను ఘనంగా సత్కరించారు. అమ్మ వారి చల్లని చూపు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నామ్మన్నారు. ఈ కార్యక్రమాల్లో కోలన్ రాజశేఖర్ రెడ్డి , కోలన్ క్రిష్ణా రెడ్డి , కోలన్ గోపాల్ రెడ్డి, కాసాని వీరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్య నగర్ అధ్యక్షులుగా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన మహేష్



**తరంగాలు కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ లను మర్యాదపూర్వకంగా కలిసిన అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ వరుసగా మూడవసారి అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన మహేష్, ఖలీల్ లను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ సంక్షేమ సంఘాల సభ్యులు ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు వారధిగా ఉంటూ కాలనీలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, కోశాధికారి జె.రాజేష్, సలహాదారులు ప్రవీణ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు సురేష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవమ్మ బస్తిలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కొలుకుల జైహింద్



**తరంగాలు కుత్బుల్లాపూర్**
జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తీలో బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన ఓడి బియ్యం తో ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా బి.ఆర్.ఎస నాయకులు కొలుకుల జైహింద్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జైహింద్ మాట్లాడుతూ అమ్మవారి ఒడిబియ్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, మహేందర్ గౌడ్, రాములు కిట్టు, సత్యరాజు,మైలారం రాజు, శ్రీకాంత్. కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## సందనబోయిన గురువయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన

**-నల్లమోతు సాంబశివ రావు ,నంద్యాల శ్రీరామ్ రెడ్డి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ, వేములపల్లి మండలం రావులపెంట గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు & మాజీ వార్డు మెంబర్ సందనబోయిన చంద్రయ్య తండ్రి సందనబోయిన గురువయ్య ఇటీవలే స్వర్గస్తులయినారు. కాగా ఈ రోజు వారి పెద్దకర్మకు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సోదరుడైన నల్లమోతు సాంబశివ రావు హాజరై గురువయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు & మాజీ ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, జగన్, తయారీ సైదులు, సైదులు, జాన్ రెడ్డి, అశోక్, బిక్షం, సంజీవ చారి, గోవర్ధన్, రవీందర్ రెడ్డి, వెంకన్న, మరియు కుటుంబ సభ్యులు సందనబవిన అంజయ్య, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు..


## నూతన వధూవరులను అశీర్వధించిన బండ్రు శోభారాణి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి గార్డెన్లో ఆదివారం రోజు జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి.

## ఆర్టీసీ బస్సులలో ఉన్న ఫోటోలు తొలగించిన అధికారిపై చర్యలు తీసుకోవాలి

**-యాదగిరిగుట్ట బిజెపి పట్టణ శాఖ**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో ఉన్నటువంటి ఆర్టీసీ డిపోలో బస్సులలో దేవుళ్ళ ఫోటోలు తొలగించిన అధికారిపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణ శాఖ తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్వామి వారి ఫోటోలు తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోకపోతే బిజెపి పార్టీ తరపున ఆర్టీసీ డిపో ముందు భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం.ల శాఖ పట్టణ శాఖ బజరంగ్దళ్ విశ్వవిందు పరిషత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహకారం

**-ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



**తరంగాలు శేరిలింగంపల్లి**
శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆదివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (టీ యు డబ్ల్యు జె ) ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యే ను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని కోరారు. రాష్ట్ర నాయకులు పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తో సమావేశమై ఇళ్ల నిర్మాణం పై చర్చించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లి లో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో 2023లో 1 ఎకరం భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో గల 1 ఎకరం భూమిని శేరిలింగంపల్లి జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం నాటి రంగారెడ్డి కలెక్టర్ హరీష్ ప్రొసీడింగ్ నెంబర్ ఎల్ సీ 1/2533/2023ని 2023వ సంవత్సరం సెప్టెంబర్ 19వ తేదీన జారీ చేశారని, స్థానిక రెవెన్యూ అధికారులు సైతం సర్వే, పంచనామా నిర్వహించి స్థలాన్ని అప్పగించారని తెలిపారు. తమకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో శేరిలింగంపల్లి టెంజు మాజీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు పి.అమృత్ గౌడ్, ఉపాధ్యక్షుడు గౌడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కోశాధికారి లక్ష్మీనారాయణ, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్,ప్రెస్ క్లబ్, టెంజు నాయకులు, జర్నలిస్టులు జాయింట్ సెక్రెటరీ ఎల్లేష్, ఖదీర్, షకీల్ , కె. రాజు, రాజేష్ గౌడ్, అనిల్ కుమార్ ముదిరాజ్, క్రిష్ణా సాగర్ , శివ ముదిరాజ్, ప్రశాంత్ రెడ్డి, హేమంత్ రెడ్డి, యాదయ్య, ప్రభాకర్ రెడ్డి, దేవేందర్, సురేష్, రాజు, ఆనంద్ గౌడ్, సత్యం, రామకృష్ణ, మల్లేష్, శ్రీనివాస్, రాజేష్, రాకేష్, భాస్కర్, అశోక్, కర్రబాబు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## భౌరంపేటలో ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు

**-హాజరైన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద**




**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ లోని భౌరంపేట బంగారు మైసమ్మ బోనాల వేడుకల కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపు, దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సర్గారి రంగారెడ్డి, పాక్స్ డైరెక్టర్ సత్తిరెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, నాయకులు యాదిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భీం రెడ్డి, యాదయ్య గౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ చేయాలని వినతిపత్రం

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో రెవెన్యూ డివిజన్ కోరుతూ తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణికి అలేరు అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది.



## ఓణిల అలంకరణ వేడుకలలో పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**తరంగాలు/పాలేరు ఆర్సీ:-**
పాలేరు నియోజకవర్గ రూరల్ మండలం TNGOS కాలనీ నందు పోలవరపు వీరాంజనేయులు-రజీణి గార్ల కుమార్తె ఓణీల అలంకరణ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని చిన్నారి అస్మిత ను ఆశీర్వదించారు..

## గిరి ప్రదక్షణలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

**-సూదగానీ హరిశంకర్ గౌడ్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహ్మా స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా కుటుంబ సమేతంగా గిరిప్రదక్షణలో పాల్గొని, అనంతరం శ్రీ లక్ష్మీనర్సింహ్మా స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్.

## కుటుంబ సమేతంగా యాద"గిరి"గుట్ట ప్రదక్షిణలో

### పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ**
యాదాద్రి భువనగిరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్వాతి నక్షత్రం సందర్భంగా కుటుంబ సమేతంగా సామూహిక గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. ఈ గిరిప్రదక్షిణలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ముందుగా పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,జై బోలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అంటూ, భజనలు చేస్తూ,యధా ఋషి వద్ద నమస్కరించి ఈ గిరిప్రదక్షిణ కొనసాగించారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# వీరభద్ర యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షునిగా వల్లపు బాలమల్లు, ప్రధాన కార్యదర్శిగా నక్కల జగదీష్ యాదవ్**



అధ్యక్షుడు వల్లపు బాలమల్లు



ప్రధాన కార్యదర్శి నక్కల జగదీష్ యాదవ్

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని నల్లగొండ చౌరస్తాలో వీరభద్ర యాదవ సంఘం సర్వసభ సమావేశం ఆదివారం రోజు నిర్వహించడం జరిగింది. నూతనంగా వీరభద్ర యాదవ సంఘం అధ్యక్షునిగా వల్లపు బాలమల్లు, ప్రధాన కార్యదర్శిగా నక్కల జగదీష్ యాదవ్ ను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాదవ సంఘం బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తూ యాదవ సంఘంలో విద్యార్థి విద్యార్థులను యువకులను చదువులో రాణించడం కోసం అనునిత్యం శ్రమిస్తూ వారి భవిష్యత్తు కోసం యాదవ సంఘం నిరంతరం శ్రమిస్తుందని సమాజంలో యాదవులు కూడా పలు ముఖ్యమైన ప్రభుత్వ శాఖలలో ఉద్యోగ నియమాకాలలో చేరడం కోసం భువనగిరి పట్టణ యాదవ సంఘం నుండి చదువుకున్న విద్యార్థుల కోసం నిరంతరం అందుబాటులో ఉండి వాళ్లకు తోడు పడతామని ఈసందర్భంగా తెలియజేయడం జరిగింది. నూతనంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి నియమాకాలకు సహకరించిన ప్రతి ఒక్క యాదవ సోదరులకు అందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదారి మల్లేశం వనగంటి కృష్ణస్వామి రాసాల రాజు కదారి పర్వతాలు వల్ల అశోక్ కదారి రమేష్ విరమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిమీద త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలి

**-దేశభక్తిని ప్రతి ఒక్కరు చాటాలి .రామకోటి రామరాజు**



**తరంగాలు గజ్వేల్** స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15న ప్రతి ఒక్కరు జాతీయ జెండాలను ఎగరావేయాలని జాతీయ జెండాలను ఆదివారం నాడు ఆవిష్కరించి పిలుపునిచ్చారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముచ్చటైన మన మూడు రంగులంజెండాను మన ఇంటి పై ఎగరవేసి ప్రతి ఒక్కరు కూడ దేశభక్తి చాటాలన్నారు. ప్రతి వ్యక్తిలోనూ దేశభక్తి ఉప్పొంగాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మన దేశం అన్నారు. సర్వ మతాలకు మన దేశం పుట్టినిల్లు అన్నారు. ఈ నెల 13నుండి 15వరకు ప్రతి ఇంటి పై త్రివర్ణ పతకాన్ని ఎగరవేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అమృత క్లినిక్ అధినేత వేములవాడ కనకచారి, రాజకుమార్, భాస్కర్, మల్లేశం, లక్ష్మీ నర్సయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 13న హైదరాబాదులో జరుగే ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీ జయప్రదం చేయండి


**-13న మందకృష్ణ మాదిగ హైదరాబాదుకు రాక**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** ఎస్సీ వర్గీకరణ విజయం తర్వాత ఆగస్టు 13 తేదీ మందకృష్ణ మాదిగ హైదరాబాద్ కి వస్తున్న సందర్భంగా నిర్వహించే ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు.యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఆదివారం రోజు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పి యదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ పిలుపునిచ్చారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి విజయం సాధించిన మందకృష్ణ మాదిగకి యాదాద్రి భువనగిరి జిల్లా లోని అన్నీ మండలాల నుండి గుండాల మండలం నుండి పెద్ద ఎత్తున మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులు హైదరాబాద్ తరలివచ్చి స్వాగతం పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు - యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్, యం యస్ పీ మండల ఇంచార్జ్ గోపాల్ దాస్ యాదగిరి మాదిగ, సీనియర్ నాయకులు కూనగళ్ల మల్లేష్ మాదిగ, బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ,సీనియర్ నాయకులు గూడెపు వెంకటయ్య మాదిగ, వి హెచ్ పి యస్ నాయకులు ఆల్వాల వెంకన్న మాదిగ, గోపాల్ దాస్ కళ్యాణ్ మాదిగ, అన్నెపర్తి రాములు మాదిగ, పల్లెర్ల యాదయ్య మాదిగ, అన్నెపర్తి సైదులు మాదిగ, అన్నెపర్తి యాదయ్య మాదిగ, గూడెపు నర్సయ్య మాదిగ, గోపాల్ దాస్ రాములు, గోపాల్ దాస్ పరుశరాములు మాదిగ, పారుపల్లి యాదయ్య మాదిగ, దేవానబోయిన సోమనర్సయ్య యాదవ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహాది వేడుకల్లో పాల్గొని నూతన

**-వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ పట్టణము ప్రకాష్ నగర్ కు చెందిన పున్నా నరేందర్ గారి కుమారుడు మరియు కూతురి నూతన పట్టు వస్త్రాల0కరణ మహోత్సవ కార్యక్రమం శ్రీనివాస్ నగర్ గ్రామములో గల కె ఎస్ ఏ గార్డెన్స్ నందు ఘనంగా జరిగింది. అలాగే దామరచర్ల మండల0 కేశవపురం - రామోజీ తండా కు చెందిన ఆడోతూ శోబన్ నాయక్ సోదరుడి వివాహ రిసెప్షన్ మరియు మిర్యాలగూడ పట్టణము రెడ్డి కాలనీ కి చెందిన బొగ్గారపు యాదగిరి కుమారుడి వివాహ రిసెప్షన్ కు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరై నూతన పట్టు వస్త్రాల0కరణ మహోత్సవ కార్యక్రమం లో చిన్నారులను వివాహ రిసెప్షన్ లలో నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి వెంట డిసిఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, తాజా మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, మాడ్గులపల్లి మండలాధ్యక్షులు పాలుట్ల బాబయ్య, పట్టణ బిఆర్ఎస్ బీసీ సంఘం నాయకులు పున్నా రాధాకృష్ణ, శ్రీను, చింతకాయల సీతారాములు, చింతకాయల వెంకన్న, అడోతూ వెంకటేశ్వర్లు మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..

# కుంటలను తలపిస్తున్న రోడ్లు





**-సరియైన డ్రైనేజీ లేక రోడ్లపై నిలుస్తున్న మోరీల నీళ్లు**

**-దుర్వాసన భరించలేక పోతున్న మున్సిపల్ ప్రజలు**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలో డ్రైనేజీలు నిర్మించక ముందే రోడ్డు విస్తరణ పనులు చేస్తున్న అధికారులు. గతంలో పెద్ద పెద్ద డ్రైనేజీలు నిర్మిస్తామని పాలకులు చెప్పుకుంటూ వస్తూ డ్రైనేజీలు నిర్మించక ముందే రోడ్డు విస్తరణ పనులు చేయడంతో డ్రైనేజీల నుంచి వచ్చే మురుగు నీరు సరిగా మోరీల నుండి వెళ్లకుండా రోడ్డుపైకి రావడంతో దుర్వాసన వెదజల్లుతూన్నది. కనీసం అటువైపు చూడని మున్సిపల్ అధికారులు సిబ్బంది.ప్రజాధనంతో నిర్మిస్తున్నటువంటి పెద్ద పెద్ద డ్రైనేజీలు నిర్మించిన తర్వాతకి రోడ్డు విస్తరణల పనులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ముందుగా రోడ్డు విస్తరణ పనులు చేయడం వల్ల డ్రైనేజీలు నిర్మిస్తున్నప్పుడు కొత్తగా వేసే రోడ్డుని తవ్వవలసి వస్తుంది ఇలా రోజుల తరబడి కాలయాపనతో పాటు ప్రజాధనం కూడా వృధా అవుతుంది. కాబట్టి ప్రజలకు వ్యాపారవేత్తలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు డ్రైనేజీలు నిర్మించిన తర్వాతనే రోడ్డు వేయాలని పలువురు మున్సిపాలిటీ వాసులు అభిప్రాయపడుతున్నారు.

## నేడు బౌద్ధ స్తూప పరిశీలన పర్యటన విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన

**-కుసుమంచి మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు సురభి నాయక్**



**తరంగాలు/ పాలేరు ఆర్సీ :-** పాలేరు నియోజకవర్గ నేలకొండపల్లి మండలం బౌద్ధ స్తూప పరిశీలన పర్యటన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు తెలంగాణ గృహ నిర్మాణ రెవెన్యూ శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విచ్చేయుచున్నారుకావున కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, మండల నాయకులు, కార్యకర్తలు వివిధ సంఘాల అధ్యక్షులు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఒక ప్రకటనలో ధరావత్ సురభి నాయక్ తెలిపారు

## జిల్లా లో రేపు ప్రజావాణి రద్దు

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి** సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మద్యపాన నిషేధ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు పరచడమైనదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కావున ప్రజలు గమనించగలరని కోరినారు.

## జర్నలిస్టు యోగిరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలి.

**-తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల ఆర్థిక సాయం అందచేయాలి**

**-టీ జె యు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఎండి షానూర్ బాబా డిమాండ్**



వరంగల్ జిల్లాకు చెందిన యువ జర్నలిస్ట్ యోగి రెడ్డి మృతి చెందడం బాధాకరంమని ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల ఆర్థిక సాయం అందజేసి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక వినాయక చౌరస్తాలో ముందుగా జర్నలిస్ట్ యోగి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షులు షానుర్ బాబా మాట్లాడుతూ యువ జర్నలిస్టు యోగి రెడ్డి మృతి చెందడం బాధాకరమైన విషయమని అన్నారు.ప్రభుత్వాలు పాలకులు మారిన జర్నలిస్టు పరిస్థితులు మారటం లేదని ఆ దిశగా ఆలోచించే నాధుడు ఎవరు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం వృత్తి భద్రత వారి కుటుంబ పరిస్థితులపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. నాటి నుండి నేటి వరకు సొంత ఇల్లు లేక మరణం అనంతరం పార్థివ దేహాన్ని అంతిమ చూపు సైతం చూడలేని పరిస్థితి ఉండటం సమాజంలో ఇంతకంటే విషాదకరమైన పరిస్థితి ఏముంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.యోగి రెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, ఆర్థిక సాయం అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నపత్తిని మథ్యస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాస్, శ్రీనివాస్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్థంభ ప్రతిష్ఠాపనకు ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు కేయం ప్రతాప్



**తరంగాలు కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్ లో వీరాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ హాజరయి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ పురాతనమైన వీరాంజనేయస్వామి దేవాలయంలో గజ స్తంభాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో శుభదాయకమన్నారు. నందా నగర్ వాసులకు చుట్టుపక్కల ఉన్న బస్తీ వాసులకు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కలిగించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు హరిబాబు, ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, సంక్షేమ సంఘం అధ్యక్షులు బూడిద కార్తీక్ గౌడ్, శంకర్, దాసు, బాబుమియా, కృష్ణ,సురేష్, సాయి కిరణ్ గౌడ్, రాజు గౌడ్, లక్ష్మణ్,భాగ్య,లక్ష్మి,ప్రభ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 490 కోట్లతో మిర్యాలగూడ నియోజకవర్గంలో 5లిఫ్ట్ ఇరిగేషన్స్





### -ఎమ్మెల్యే- బి ఎల్ ఆర్

**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ నియోజకవర్గం అడవీదేవులపల్లి మండలం చిట్యాల గ్రామంలో నూతన ఎత్తిపోతల పథకముల దున్నపోతు గండి లిఫ్ట్ ఇరిగేషన్ పురోగతిపై ఇరిగేషన్ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశానికి విచ్చేసి ప్రాజెక్టు పరిసరాలను సందర్శించి అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు . ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా ఇక్కడి రైతులు, ప్రజలు దున్నపోతుల గండి ద్వారా తమకి సాగునీరు అందుతే తమ జీవితాలు మారతాయని ఆశగా ఎదురు చూస్తున్నారు.. గత పాలకులు మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారు కానీ ఈ ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయారు . ఈ దున్నపోతుల ఎత్తిపోతల పథకం ద్వారా దాదాపు 12వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంది.. అందుకే మన ఇరిగేషన్ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ని అడిగిన వెంటనే స్పందించి నేనే స్వయంగా అక్కడికి వచ్చి రివ్యూ నిర్వహించి దానికి నిధులు మంజూరు చేయిస్తానని మాట ఇచ్చి ఇక్కడికి వచ్చారు . అంతే కాదు మన మిర్యాలగూడ నియోజకవర్గంలో బొత్తల పాలెం- వాడపల్లి లిఫ్ట్ ఇరిగేషన్, వీర్లపాలెం లిఫ్ట్ ఇరిగేషన్, తోపుచర్ల లిఫ్ట్ ఇరిగేషన్, కేశవపురం-కొండ్రపోల్ లిఫ్ట్ ఇరిగేషన్‌లి, మొత్తం 5 లిఫ్ట్ ఇరిగేషన్ లను పూర్తి చేయాలని వారిని కోరడం జరిగింది.. ఈ 5 లిఫ్ట్ ఇరిగేషన్స్ ద్వారా దాదాపు 45వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు అని అన్నారు.. కావున వీటిని వెంటనే మంజూరు చేసి పూర్తి చేయాలని కోరడం జరిగింది.. అనంతరం మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం ప్రజలు నా కుటుంబ సభ్యులతో సమానం . మేము నమ్మకంతో మీ ఎమ్మెల్యే బిఎల్ఆర్ కి, టిక్కెట్ ఇచ్చాము. మీరంతా కలసి పోరాడి మీ శాసనసభ్యుడిగా గెలిపించుకున్నారు . మాకు అసెంబ్లీలో కలసిన ప్రతిసారి మాకు ఈ ఐదు లిఫ్ట్ ఇరిగేషన్ లు ఇవ్వండి సార్ మా మిర్యాలగూడ రైతులకు మేలు జరుగుతుంది అని అడిగేవారు. మీరు అడిగిన ఈ ఐదు లిఫ్ట్ ఇరిగేషన్ లను పూర్తి చేసేందుకు అయ్యే 490 కోట్లను వెంటనే మంజూరు చేసి ఏడాది లోపు వాటిని పూర్తి చేయిస్తానని మాట ఇచ్చారు.. ఈ సందర్భంగా గ్రామస్థులు, రైతులు, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# ఉత్తమ నటుడు పురస్కారం అందుకున్న డాక్టర్ వంగపల్లి

### -శుభాకాంక్షలు తెలిపిన టీ జే యూ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్ , ఎస్ జే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాకార్ మరియు సేవారత్న పురస్కారాలను చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో పురస్కారాలను అందజేశారు. ఉత్తమ నటుడి అవార్డ్ యాదాద్రి భువనగిరి జిల్లాకి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్యకి ఈ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దల చేతుల మీదుగా అందుకున్నారు . ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ప్రముఖ గాయకులు ఏపూరి సోమన్న , ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న , ఎస్ జే ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సామ శ్రీధర్ గుప్తా, పంజాల వెంకట్ గౌడ్ ల ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో నైపుణ్యత చూపిన వారికి ఉత్తమ పురస్కాలను అందజేశారు . ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి అంజయ్య మాట్లాడుతూ ఉత్తమ నటుడి అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . డాక్టర్ వంగపల్లి అంజయ్యకి ఉత్తమ నటుడు అవార్డ్ రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎల్వి సేవా వేదిక చైర్మన్ ఎల్వి కుమార్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ నేత , ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రాచకొండ , సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామ ప్రశాంతి, గౌడ సంఘం రాష్ట్ర యువ నాయకుడు వై శశాంక్ , మరియు ఐవీఎఫ్ రాష్ట్ర నాయకులు గోలి సంతోష్ గుప్తా ,ఎన్సీసంతోష్ ,వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్ , నాచారం అన్న సత్రం చైర్మన్ కొమురవెల్లి శంకరయ్య, లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్ , టీ జే యూ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా , ప్రముఖ పాత్రికేయులు చిట్యాల శ్రీనివాసరావు , భువనగిరి , ఆలేరు నియోజకవర్గాలకు చెందిన పలువురు ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పిస్తూ నిర్వహించుకునే వేడుక బోనాల పండుగ

### -ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**తరంగాలు కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లో నిర్వహించిన బోనాల వేడుకల కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారికి నైవేద్యం సమర్పించి చీడ పీడల నుంచి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ భక్తులు గ్రామ దేవతను మొక్కుకుంటూ ఘనంగా నిర్వహించే వేడుక బోనాలు అని అన్నారు. అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సంతోషంగా ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, గాజుల సుజాత, రవి కిరణ్, బౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ , చంద్రగిరి సతీష్, దశరథ్, సాంబశివరెడ్డి, క్రిష్ణ, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విద్యాశాఖ సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి హాట్ కామెంట్స్




**తరంగాలు/ పాలేరు ఆర్సీ :-**

గత ప్రభుత్వం విద్యలో విప్లవత్మకమైన మార్పులు తెచ్చామనిచెప్పింది, కానీ కిందిస్థాయిలో అది మేడిపండు మాదిరిగానే ఉన్నది ప్రస్తుత ప్రభుత్వం విద్యకి వైద్యానికి పెద్దపీట వేసింది అమ్మ ఆదర్శ పాఠశాలలు అనే కాన్సెప్ట్ తో 657 కోట్లు తో పాఠశాలలకు మౌలిక వసతులు కల్పిస్తున్న ప్రభుత్వం మా ప్రభుత్వంమాటల్లో కాదు చేతల్లో చేసి చూపియటం మా ప్రభుత్వ లక్ష్యం గత ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులు, ట్రాన్స్ఫర్స్ విషయంలో పట్టించుకోలేదు రాష్ట్రంలో 29 వేల మంది ఉపాధ్యాయుల సమస్యలను తీర్చిన ప్రభుత్వం మా ప్రభుత్వం ఏడు నుండి గ్రాడ్యుయేషన్ వరకు విద్యార్థులు డ్రగ్స్ అనే భూతం బారిన పడకుండా ప్రభుత్వం దానిపై ఉక్కు పాదం మోపుతుంది అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు

## తెలంగాణా స్టేట్ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ ని కలిసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ కార్యదర్శి కర్క నాగరాజు



**తరంగాలు హైదరాబాద్**

ఇటీవల తెలంగాణా స్టేట్ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ గా పదవిభాద్యతలు చేపట్టిన పీజేఆర్ శిష్యులు జెరిపేటి జైపాల్ ని మసాబ్ ట్యాంక్ లో ఉన్న వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు. అనంతరం మాట్లాడుతూ జైపాల్ నాయకత్వంలో కార్పొరేషన్ బలోపేతం అవుతుంది అని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సదామహేష్, జి.శ్రీనివాస్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహా ప్రవేశ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**తరంగాలు/పాలేరు ఆర్సీ :-**

పాలేరు నియోజకవర్గ నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామంలో నంబూరి రామారావు-ప్రవీణ గార్ల నూతన గృహ ప్రవేశ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు అనంతరం రాయగూడెం గ్రామ నాయకులు ఘనంగా రాయల నాగేశ్వరరావు కు సాలువతో సత్కరించారు

# ఖమ్మం భద్రాద్రి జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉన్నది.

-ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించాలి.
-తెలంగాణ సోషలి స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్.
-ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న దీపక్ కుంజ మరణానికి తీవ్ర సంతాపం.
-టి ఎస్ ఎస్ ఏ , రాష్ట్ర అధ్యక్షులు మహేష్ ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యం.
-దీనికి కారణమైన సిబ్బందిని అందరినీ వెంటనే సస్పెండ్ చేయాలి. వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.



**తరంగాలు/భద్రాద్రి ప్రతినిధి/**
ఈ మధ్యకాలంలో ఆశ్రమ పాఠశాలలో గురుకుల కళాశాలలో గురుకుల విద్యాలయాల్లో రాష్ట్రంలో అనేక జిల్లాల్లో అనేక సంఘటనలు చోటు చేసుకుంటున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్నికి ఏమాత్రం సోయ లేకుండా ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని కూడా ప్రకటించకుండా, విద్యార్థులకు ఎన్ని సమస్యలు వచ్చినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకుండా పోయింది, కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని విద్యాశాఖ మంత్రి నియమించి ,రాష్ట్రంలో కళాశాలలో జరుగుతున్న మరణాలను ఆపే విధంగా చర్యలు చేపట్టాలి , అంతే గురుకుల విద్యాలయాల్లో, ఆశ్రమం పాఠశాలలో ,సంక్షేమ వసతి గృహాల్లో,, కూడా పరిస్థితి అలాగనే ఉన్నది, కావున ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇలాంటి ఘటనలు మళ్ళీ మళ్ళీ జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి, హాస్టల్లో వార్డెన్స్, ప్రిన్సిపల్స్ వారి బాధ్యతలను కచ్చితంగా నిర్వర్తించాలి, పేరెంట్స్ లేకుండా విద్యార్థులను పంపడం అనేది చాలా చాలా దారుణం , ఏజెన్సీలో ఎంతో భయంకరంగా ఉంటుంది, కాబట్టి తల్లిదండ్రులు లేకుండా ఎవరితోనైనా విద్యార్థులను ఒంటరిగా పంపడం సమంజసం కాదు ఎప్పటికైనా ఆశ్రమ పాఠశాలలోనూ గురుకులాను సంక్షేమ వసతి గృహాల్లో కూడా విద్యార్థులను వారి పేరెంట్స్ తో మాత్రమే పంపించాలి, ఎందుకంటే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి ,కాబట్టి ప్రిన్సిపాల్ ప్రభుత్వం ఇలాంటి విషయాల పట్ల చాలా జాగ్రత్తగా వహించాలని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నియమించి విద్యార్థులకు మెనూ డైట్ బిల్లులు ఇవన్నీ కూడా రిలీజ్ చేసి విద్యార్థుల భవిష్యత్తును బంగారు బాటలు వేసే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ సోషలి స్టూడెంట్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.

# వృక్షాలు మనిషికి జన్మనుంచి కాటికి పోయే వరకు తోడ్పాటు అందిస్తాయి

-మాదాపూర్ వైష్ణవ సదన్ నారాయణ మహారాజ్ మాదాపూర్






**ఇచ్చోడ రూరల్ తరంగాలు**
వృక్షాలు మనిషికి జన్మించి న ప్పటి నుంచి కాటికి పోయే వర కు తోడ్పాటును అందిస్తూనే ఉంటాయని వైష్ణవ సదన్ మా దాపూర్ నారాయణ మహారాజ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఇ చ్చోడ మండల కేంద్రంలో ఆది వారం సనాతన ధర్మ సేవా సమి తి సభ్యులు అటవీశాఖ అధికా రులు, పోలీసులు, వైద్యాధి కారులు, స్థానిక ప్రజాప్రతినిధు లు, అయ్యప్ప స్వామి గురు స్వాములు తో కలిసి వైష్ణవ సదన్ నారాయణ మహారాజ్ వారి దివ్య ఆశీస్సులతో ఆదివా రం స్థానిక అయ్యప్ప దేవాల యంలో జువ్వి చెట్టు తో పాటు మరో నాలుగు కలిపి ఒకే చోట ఐదు చెట్లు నాటి చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ మహారాజ్ మాట్లాడుతూ వృ క్షాలు మనిషి పుట్టినప్పటి నుం చి కాటికి తీసుకోపోయేవరకు మనిషికి ఉపయోగపడతాయ ని, తోడ్పాటుతో అందిస్తాయని అన్నారు. వృక్షాలు చెట్లు, ప్రకృ తి విలువ తెలియని వ్యక్తులు, జీవం ప్రాణం లేనటువంటి వ్య క్తులు శవంతో సమానమని అ న్నారు. వృక్ష మహోత్సవంలో భాగంగా హనుమాన్ చాలీసా రామ్ చరిత్ర మానస్ రచించిన గోస్వామి తులసీదాస్ జన్మది నాన్ని పురస్కరించుకుని ఈ కా ర్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సంత్ శ్రీ వైష్ణవ సదన్ నారాయ ణ మహారాజ్ తెలిపారు. ఈ సందర్భంగా అయినా యొక్క నోటి మాట పిలుపు గొప్ప సంక ల్పంతో ఇచ్చోడ మండలంలోని వివిధ గ్రామాలలో 10, 993 చెట్లు నాటించారు. సిరికొండ మండలంలో 1000 చెట్లు, ఇం ద్రవెల్లి మండలంలో 4000 చె ట్లు గుడిహత్నూరు మండలం లో 5000 చెట్లు మొత్తం ఒకే రో జు ఆదివారం ఈ నాలుగు మం డలాలలో సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు సహాయ సహ కారంతో 20వేల 97 వేల చెట్లు నాటించినట్లు సనాతన ధర్మ సే వా సమితి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ మహారాజ్ అయ్యప్ప ఆలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మాట్లాడుతూ నాటి వృక్షమే నేటి చెట్టుగా ఎదుగుతుందని, చెట్ల వల్ల, వృక్షాలు వల్ల, ఒకవై పు పక్షికి, జంతువులకు, మను ష లకు అనేక రకాల ఔషధ గుణాలు ఉన్నటువంటి వృక్షా లు మనిషి మనకు పశ్యపక్షుల మనుగడకు ఉపయోగపడుతు న్నాయని, కానీ వాటి యొక్క విలువను మనుషులు తెలుసు కో లేక విచ్చలవిడిగా వృక్షాన్ని నరుకుతున్నారని అన్నారు. వృక్షాన్ని నరకడం మహా పాప మని, ప్రతి ఒక్కరూ వృక్షము యొక్క విలువ, వృక్షాల వల్ల కలిగే లాభాలు, నష్టాలు, ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు. చెట్లు వృక్షాలు వల్ల వర్షాలు పుష్కలంగా కురుస్తా యని, వేడిమిని తగ్గించే గుణం చెట్ల ఉంటుందని, అనేక రకాల ఔషధాల గుణాలు కలిగి ఉన్న వృక్షాలు మానవుల, పశు పక్షు లకు ఆహారంగా, మానవాళికి ప్రకృతి పరంగా అందాలను ఇస్తాయని అన్నారు. అడవుల ను, వృక్షాలను కాపాడలేకపోతే రాబోయే రోజులు ఆక్సిజన్ కో సం ఇబ్బంది పడవలసిన పరి స్థితి వస్తుందని అన్నారు. వృక్ష రక్షణ యొక్క ఆవశ్యకతను నే టి బాలలే రేపటి పౌరులకు వివ రించవలసిన అవసరం మేధావి వర్గాల పైన ఎంతైనా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ వృక్షో రక్షితి రక్షిత అనే నినాదాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని అన్నారు. మనం వృక్షాలను, చెట్లను రక్షిస్తే చెట్లు మనని రక్షి స్తాయని, ఆ విషయాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భంగా గత ఒక నెల నుంచి ప్రణాళికను త యారుచేసి సనాతన ధర్మ శివా సమితి భక్తులు పై నాలుగు మండలాలలో చెట్లు పంపిణీ కార్యక్రమం విజయవంతం చేసి నందుకు ఈ చెట్లు అంది, సహ కారం అందించిన ఫారెస్ట్ అధి కారులకు, ఉపాధి హామీ ఫీల్డ్ అసి స్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెం ట్లకు, ఏపీఓలకు అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ చెట్లు నాటే కార్యక్ర మంలో అయ్యప్ప భక్తులు, గు రుస్వాములు, ఇచ్చోడ ఫారెస్ట్ అధికారి పుండలిక్, ఫారెస్ట్ బీట్ అధికారులు, ఫారెస్ట్ సిబ్బంది, పోలీస్ అధికారులు, వైద్యాధి కారులు, స్థానిక సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు ఎంపీపీ ప్రీతం రెడ్డి, అయ్యప్ప గురు స్వాములు, ఎస్సార్ మహాదేవ్ నారాయణ, గురు స్వామి హనుమంత్ రెడ్డి, గురుస్వామి పురుషోత్తం, గురుస్వామి కొండ హరి ప్రసాద్, గురు స్వామి మ ల్లేష్, గురు స్వామి పాండు రం గ, గురు స్వామి స్థానిక నాయ కులు బాబారావు కదం, హరి భక్త పారాయణ భక్తులు, మహి ళలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ మండల్ బంద్



**అమ్రాబాద్ తరంగాలు**
బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాలు అరాచకానికి దాడులకు ఊచకోతలకు వ్యతిరేకంగా అమ్రాబాద్ గ్రామంలోని హిందూ సంఘాలు మరియు స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో సంపూర్ణమైన బందుకు పిలుపు ఇవ్వడం జరిగింది. దీంతోపాటు అమ్రాబాద్ లో రేపు ఉదయం 9 గంటలకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది కాబట్టి గ్రామంలోని హిందువులు, హిందు బంధువులు మహిళలు యువకులు గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొనగలరు. ఈ ర్యాలీ రాజకీయాలకతీతంగా కులమతాలకు అతీతంగా నిర్వహించడం జరుగుతుంది కాబట్టి అభాగ్యులపై జరుగుతున్న ఈ మరణ హోమం ఖండించాల్సిన బాధ్యత అందరిపై ఉంది కాబట్టి అందరూ ఈ ర్యాలీలో పాల్గొనగలరు.

# వరద ఉధృతికి కొట్టుకు పోయిన గేటు



**అలంపూర్ తరంగాలు**
తుంగభద్ర డ్యాం 19వ గేటు మూసివేసే క్రమంలో చైన్ లింక్ తెగి కొట్టుకు పోయింది. దీంతో గేట్ నుంచి 48 వేల క్యూసెక్కుల వరద నదిలోకి చేరుతున్నాయి. టీబీ డ్యాంకు వరద తగ్గుముఖం పట్టడంతో శనివారం రాత్రి 11 గంటల సమయంలో గేట్లను మూసే సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నది. గేటు కొట్టుకు పోవడంతో వరద నీరు చేరుతోంది. ఎగువ వరద తగ్గడంతో డ్యాం నీటి నిల్వను మేటెనెన్సు చేసే వేళ సంఘటన చోటు చేసుకుంది. తుంగభద్ర నదిలోకి వరద చేరుతుండటంతో నదీ తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీబీ బోర్డు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# ఎస్సీ ఎస్టీ ఉప వర్గీకరణ ను అడ్డుకోండి.

-మాలమహానాడు
-కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే ను కోరిన జాక్ చైర్మన్ చెన్నయ్య



**తరంగాలు /ఢిల్లీ /**
ఎస్సీ వర్గీకరణ విషయం లో సుప్రీం కోర్టు రాష్ట్రాలకు వర్గీకరించే అధికారం ఇవ్వటం వల్ల రిజర్వేషన్ విధానంలో రాజకీయ జోక్యం పెరిగిపోతుందని తద్వారా రాజ్యాంగ స్పూర్తికి భంగం వాటిల్లుతుందని ఎస్సీ ల ఐక్యతకు సహకరించాలని చెన్నయ్య నాయకత్వంలోని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి బృందం కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అత్వలేను ఆదివారం నాడు డిల్లీ లోని ఆయన నివాసంలో కలిసి కోరింది రిజర్వేషన్లను వర్గీకరించటం వల్ల ఆయా గ్రూపు లలోని అభివృద్ది చెందిన కుటుంబాలు ఉన్న కొద్ది పాటి అవకాశాలను అందిపుచ్చుకుంటాయని, ఆ గ్రూప్ లోని అభివృద్ధికి నోచుకోని కులాలు, కుటుంబాలు పూర్తి వెనుకబాటుకు గురయ్యే ప్రమాదముందని ఇది సూక్ష్మ వర్గీకరణకు దారితీసే ప్రమాదముందని ఇది రాజ్యాంగం లోని ఆర్టికల్ 341 కి విరుద్ధంగా ఉందని చెన్నయ్య అన్నారు దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని చెన్నయ్య తెలిపారు మంత్రి నీ కలిసిన వారిలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, మన్నే శ్రీదర్ రావు, మల్లు శివరామ్, బూర్గుల విజయ భాస్కర్, తాలూకా రాజేష్, కోటేశ్వర రావు, గోకుల కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## విధుల పట్టల నిర్లక్ష్యం వహించిన గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్ సస్పెండ్,హెచ్ఎం, కు షాకాజ్ నోటీసు.

-ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్.

**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**
గిరిజన సంక్షేమ శాఖ దుమ్మగూడెం మండలం కొత్తపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న కుంజా దీపక్ అనే విద్యార్థి మరణానికి కారకులై, విధుల పట్ల అలసత్వం వహించిన పాఠశాల హెచ్ఎం నరసింహారావుకు, షోకజ్ నోటీసు, ఆర్టికల్ ఆఫ్ చార్జెస్, మరియు డిప్యూటీ వార్డెన్ హరికృష్ణను సస్పెండ్ చేయడం జరిగిందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. దుమ్ముగూడెం మండలం బండారు గూడెం గ్రామానికి చెందిన, కుంజ దీపక్ కొత్తపల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడని, రెండు రోజులు సెలవులు ఉన్నందున స్నేహితులతో కలిసి తన స్వగ్రామానికి ఆటోలో బయలుదేరుతుండగా ఏటపాక మండలం తునికి చెరువు దగ్గర గుర్తుతెలియని కారు ఢీకొనడంతో ఈ విద్యార్థి అక్కడికక్కడే మరణించడం జరిగిందని ఆయన అన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు గాను హెచ్ఎం నరసింహారావుకు షోకాజ్ నోటీసు, ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ను ,డిప్యూటీ వార్డెన్ హరికృష్ణ ను సస్పెండ్ చేయాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మను ఆదేశించడం జరిగిందని, శనివారం నాడు వారికి షోకాజ్ నోటీస్, ఆర్టికల్ ఆఫ్ చార్జెస్, సస్పెండ్ ఆర్డర్స్ ను అందించడం జరిగిందని అన్నారు.

# కాలనీ అభివృద్ధికి సహకరించాలి

-ఆమనగల్లు కాలనీ అభివృద్ధికి సహకరించాలి



**ఆమనగల్లు తరంగాలు**
ఆదివారం నాడు విద్యానగర్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిశారు. కాలనీలో కరెంట్ లో-ఓల్టేజ్ సమస్యలు తీవ్రంగా ఉండటం వల్ల బోర్ మోటార్లు, వాషింగ్ మిషన్లు, ఫ్రీజ్ లు మరియు ఇతర గృహోపకరణాలు తరచూ కాలిపోతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి రెండు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే, కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉండటంతో, కృష్ణ వాటర్ పైప్ లైన్ త్వరితగతిన ఏర్పాటు చేయాలని, ఓవర్ హెడ్ ట్యాంక్, సిసి రోడ్లు, వీధి దీపాలు, అండర్ గ్రౌండ్ మురుగు కాలువలు, చెత్త డంపింగ్ యార్డ్ మరియు కమ్యూనిటీ హాల్ కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రం అందించిన వారిలో అధ్యక్షుడు పాషా,ఉపాధ్యక్షులు వర్కాల శేఖర్, కోశాధికారి సుదర్శన్ రెడ్డి, కమిటీ సభ్యులు పర్వతాలు పాల్గొన్నారు.ఆదివారం నాడు విద్యానగర్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిశారు. కాలనీలో కరెంట్ లో-ఓల్టేజ్ సమస్యలు తీవ్రంగా ఉండటం వల్ల బోర్ మోటార్లు, వాషింగ్ మిషన్లు, ఫ్రీజ్ లు మరియు ఇతర గృహోపకరణాలు తరచూ కాలిపోతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి రెండు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే, కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉండటంతో, కృష్ణ వాటర్ పైప్ లైన్ త్వరితగతిన ఏర్పాటు చేయాలని, ఓవర్ హెడ్ ట్యాంక్, సిసి రోడ్లు, వీధి దీపాలు, అండర్ గ్రౌండ్ మురుగు కాలువలు, చెత్త డంపింగ్ యార్డ్ మరియు కమ్యూనిటీ హాల్ కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రం అందించిన వారిలో అధ్యక్షుడు పాషా,ఉపాధ్యక్షులు వర్కాల శేఖర్, కోశాధికారి సుదర్శన్ రెడ్డి, కమిటీ సభ్యులు పర్వతాలు పాల్గొన్నారు.

# జ్యోతిభాపూలే గురుకుల ప్రిన్సిపల్ బెదిరింపులపై విద్యార్థినుల బెంబేలు

- సుంకె విజిట్ తో వెలుగులోకి వచ్చిన సమస్యలు
- పురుగుల అన్నం..అరకొర వసతులు
- ప్రభుత్వం, ప్రిన్సిపల్ తీరుపై సుంకె ఆగ్రహం



**తరంగాలు గంగాధర**

గంగాధర చౌరస్తాలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తీరుపై విద్యార్థినులు ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గురుకులంను సందర్శించగా, ప్రిన్సిపల్ వ్యవహరిస్తున్న తీరు బట్టబయలైంది. ప్రతి రోజు పురుగుల అన్నం.. అరకొర వసతులతో అనేక అవస్థలు పడుతున్నామని, ఇదేంటని ప్రశ్నిస్తే ప్రిన్సిపల్ బెదిరింపులకు గురి చేస్తుందని విద్యార్థినులు ఆరోపించారు. గురుకులంలో కనీస సౌకర్యాలు, నాణ్యమైన భోజనం కల్పించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని వాపోయారు. ప్రభుత్వం గురుకులాలను పట్టించుకున్న పాపానపోవడంలేదని, నాణ్యమైన భోజనం పెట్టడంలేదని అడిగితే ప్రిన్సిపల్ బెదిరింపులకు గురి చేయడం మానుకోవాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హెచ్చరించారు. ఆదివారం గురుకులంలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకోవడానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, స్థానిక ప్రజాప్రతినిధుల ఎదుట విద్యార్థినులు సమస్యలు చెప్పుకుని ఆవేదన చెందారు. గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ తమ ఇబ్బందులను పట్టించుకోవడంలేదని భోజనం సక్రమంగా లేకపోగా, సరిపడ మరుగుదొడ్లు లేవన్నారు. ఫ్యాన్లు, త్రాగునీరు వంటి పలు సమస్యలు ఉన్నాయని, అవి అడిగితే ప్రిన్సిపల్ పాఠశాల నుండి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతుందని ఆరోపించారు. తెల్లవారుజామున రెండు గంటల నుండి స్నానాలు చేసేందుకు లైనులో ఉంటున్న సరిపడ బాత్ రూంలు లేక ఒక్కోసారి సమయం సరిపోక స్నానాలు చేయకుండానే క్లాస్ రూములోకి వెళ్లాల్సి వస్తుందని విద్యార్థినులు వాపోయారు. గురుకులంలో 600 మంది విద్యార్థినులం ఉన్నమని, సరిపడా మరుగుదొడ్లు, స్నానాల గదులు లేకపోవడం తో రోజు చాలా ఇబ్బందులు పడుతున్నామని తమ ఆవేదన చెందారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్యం వల్లే గురుకుల పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులు వివిధ కారణాల వల్ల మృత్యువాత పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు నాణ్యమైన భోజనం పెట్టేలా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గంగాధర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై వెంటనే చర్యలు చేపట్టాలని, విద్యార్థినుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వపరంగా అధికారులు స్పందించకపోతే విద్యార్థినీలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని సుంకె రవిశంకర్ హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు, మాజీ సర్పంచులు కంకణాల విజేందర్ రెడ్డి, శ్రీ మల్ల మేఘరాజ్, వేముల దామోదర్, ఎండి నజీర్, రామిడి సురేందర్, వడ్లూరి ఆదిమల్లు, సముద్రాల అజయ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మామిడిపల్లి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి..

- కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి..
- ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సామల్ల సాయి భరత్, కదారి శివ..



**తరంగాలు వేములవాడ**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశాన్ని స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సామల్ల సాయి భరత్, కదారి శివ లు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, చాలామంది పేద విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు కళాశాలకు ఉదయాన్నే వస్తున్నారని, మధ్యాహ్న భోజనం లేకపోవడం ద్వారా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అదేవిధంగా కళాశాలలో ల్యాబ్ లు లేక ఇబ్బంది అవుతుందని అబ్బాయిలకు బాత్రూం లు , మూత్రశాలలు లేకపోవడం ద్వారా బ్రేక్ టైం లో బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ప్రభుత్వా కళాశాలలో చదువుకునే విద్యార్థులు అందరూ స్కాలర్షిప్ మీద ఆధారపడి చదువుతున్నారని అన్నారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు అందరినీ కలుపుకొని ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షులు రాచకొండ శివ , నాయకులు విజేంద్ర,సాయి కుమార్, ప్రభాస్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పాఠశాలకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా బస్సులు నడపాలి

-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్




**తరంగాలు-షాద్‌నగర్**

విద్యార్థులు పాఠశాలకు వెళ్లే సమయాల్లో బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ అన్నారు. శనివారం షాద్‌నగర్ డివిజన్ ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో బస్ డిపో మేనేజర్‌కు, ఎస్ఐకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎన్నో అవస్థలు ఎదుర్కొన్నారనీ, అలాంటి పరిస్థితి కాంగ్రెస్ హయాంలో రాకుండా చూడాలని అన్నారు. ఇప్పటికి కూడా కొన్ని గ్రామాలకు సకాలంలో బస్సులు వెళ్లకపోవడంతో విద్యార్థులు అల్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరికొన్ని ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలల సమయానికి బస్సులు రాకపోవడంతో ప్రయివేట్ వాహనాలపై ఆధారపడాల్సి వస్తుందనీ, దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టం జరుగు తుందన్నారు. బస్సులు సమయానికి రాకపోవడంతో కళాశాలలకు, పాఠశాలలకు సకాలంలో వెళ్లకపోవడంతో పాటు, పాఠాలు మిస్ అవుతు న్నాయని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, కళాశాలలకు, పాఠశాలల సమయానికి అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. లేనియేడలా ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులతో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు సాయి, భగత్ సింగ్, శివ, శ్రీశాంత్, కాలేజ్ విద్యార్థులు లహరి, మానస, శశికల తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ నిర్మాణం ఆపాలి

**తరంగాలు-కందుకూరు**



నక్షబాట హద్దులు చెరిపి వేసి, ప్రహరీగోడ నిర్మిస్తున్న ఫాంల్యాండ్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కందుకూరు తహ సీల్దార్ గోపాల్, కందుకూరు పోలీస్‌స్టేషన్‌లో నేదునూర్ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులు గడిగా రాములు, కళ్యాణ్ కార్ వరు ణ్ కుమార్, దేవరకొండ రాములు, మర్లకృష్ణ మాట్లాడుతూ..5 నెలల నుండి ఎలక్ట్రిషన్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన కొంత మంది కందుకూరు మండలం నేదు నూరు గ్రామంలో 76 ఎకరాల్లో ఫాంల్యాండ్ పేరుతో రైతులు వారి పొలాలకు వెళ్లకుండా నక్షబాట హద్దులు చెరిపి వేసి, ప్రహరీగోడ నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. వెంటనే గోడ నిర్మాణ పనులు నిలుపుదల చేయాలని డిమాం డ్ చే శారు. లేదంటే ఆందోళన చేస్తామనీ హెచ్చరించారు

# కుంటలను తలపిస్తున్న ఇంద్రారెడ్డినగర్ రోడ్లు

- చినుకుపడితే రోడ్లన్నీ అధ్వానం గుంతలమయంగా రోడ్లు
- వాహనదారులు, పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు



**తరంగాలు--శంకర్‌పల్లి**

ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని మిర్జాగూడ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డినగర్‌కు వెళ్లే రోడ్డు గుంతలో నీళ్లు నిలిచి చిన్న కుంటలా తలపిస్తోంది. కోటి రూపాయలు మంజూరైన రోడ్డు నిర్మాణ పనులు కాంట్రాక్టర్ పూర్తి స్థాయిలో చేయకపోవడంతో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. చిన్న పాటి వర్షంతోనే నీరు నిల్వఉండటంతో అటు వాహన దారులు, ఇటు పాదాచార్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇంద్రారెడ్డి నగర్‌కు చెందిన గ్రామస్తులు గోపాల్‌నాయక్, ప్రవీణ్ కుమార్, గణేష్ నాయక్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే రెండు నెలల్లో వర్షాలు పడే అవకాశాలు ఉండటంతో సంబంధిత అధికారులు స్పందించి, రోడ్డు మరమ్మతులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరారు. ఈ విషయంపై మాజీ సర్పంచ్ రవీందర్‌గౌడ్‌కు సమాచారం అందించినట్టు గ్రామస్తులు వెల్లడించారు. ఇప్పటికైనా సంబంధిత అధి కారులు స్పందించి ఇంద్రారెడ్డినగర్‌కు వెళ్లే రోడ్డు మరమ్మతుల పనులు వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఉన్నత శిఖరాల అదిరోహణ స్వేరోస్' సంకల్పం..

- స్వేరోస్ పైలాన్ శంకుస్థాపనలో ఓరుగంటి.



**తరంగాలు--బెజ్జంకి**

బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఉన్నత విద్యవైపు నడిపించి ఎవరెస్ట్ శిఖరాన్ని అదిరోహించే సంకల్పాన్ని కల్పించిన ఘనత 'స్వేరోస్'దని రాష్ట్ర ఆహార భద్రత మండలి సభ్యుడు ఓరుగంటి ఆనంద్ అన్నారు.అదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణం వద్ద చేపట్టనున్న 'స్వేరోస్'పైలాన్ నిర్మాణానికి రాష్ట్ర ఆహార భద్రత మండలి సభ్యుడు ఓరుగంటి ఆనంద్ స్వేరోస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొర్ర సురేశ్ కుమార్, జిల్లాధ్యక్షుడు ఉప్పులేటి బాబు,అంబేద్కర్ యువజన సంఘం టౌన్ అధ్యక్షుడు బోనగిరి కొత్త రాజ్ కుమార్ తో కలిసి శంకుస్థాపన చేశారు. స్వేరోస్ పైలాన్ నిర్మాణం ఉన్నత విద్యకు చిహ్నంగా మండలంలో నిలువాలని ఓరుగంటి ఆనంద్ అకాక్షించారు. స్వేరోస్ నాయకులు జేరిపోతుల బాబు,బోనగిరి ఆనంద్,కాంపెల్లి జీవన్,రాఘవ నవనీత్ కుమార్,బోయిని సంపత్,రామంచ శేఖర్,కనగండ్ల ప్రశాంత్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతి చిత్తారి ఆశయాలను కొనసాగించాలి

- బురుగు కృష్ణారెడ్డి




**తరంగాలు- చౌటుప్పల్ రూరల్**

నేలపట్ల గ్రామములో దెబ్బటి చిత్తారి 20 వర్ధంతి కార్యక్రమం ఆదివారం స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. దెబ్బటి చిత్తారి నాయకుడు నేలపట్ల గ్రామంలో గీత సొసైటీ అధ్యక్షుడిగా ఉంటూనే గీత కార్మికులకు ఈత వనం తాటి వనం పెంచి గీత కార్మికుల కోసం 5 ఎకరాల భూమి కొనుగోలు నిమిత్తం చౌటుప్పల్ కు వెళ్లి తిరిగి వస్తున్న సందర్భంలో సరిగ్గా 20 సంవత్సరాల క్రితం నేలపట్ల గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో మరణించినాడు ఆ నాయకునికి ఈరోజు 20 వర్ధంతి కార్యక్రమం జరపడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా తడక మోహన్ ముఖ్య అతిథులుగా మండల కార్యదర్శి గంగదేవి సైదులు జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి జిల్లా కమిటీ సభ్యురాలు రామేశ్వరి మరియు పిఎన్ఎం రాష్ట్ర నాయకులు అవ్వారు గోవర్ధన్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ నేలపట్ల మాజీ సర్పంచ్ తడక రామాంజనేయులు శాఖ కార్యదర్శి దెబ్బటి బక్కయ్య గ్రామ నాయకులు భూట్టికృష్ణ గుర్రం కృష్ణ బోదాస్ వెంకటేశం తడక చంద్రశేఖర్ పిల్లల మరి మదన్ బూడిద లింగస్వామి కుర్లపల్లి సైదులు కుటుంబ సభ్యులు దెబ్బటి భూషణ్, మహేశ్వరి జ్యోతి బక్కమ్మ యాదమ్మ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజినెస్

# హిండెన్‌బర్గ్ ఆరోపణలపై స్పందించిన అదానీ గ్రూప్.. పూర్తి వివరాలు..

దాదాపు 18 నెలలు గడిచినా ఇప్పటికీ అదానీ–హిండెన్‌బర్గ్ మధ్య పోరు కొనసాగుతూనే ఉంది. గత ఏడాది జనవరిలో తొలి నివేదిక తర్వాత అమెరికా షార్ట్ సెల్లర్ తాజాగా మరో కీలక ఆరోపణలతో ముందుకొచ్చింది. ఇది భారతీయ స్టాక్ మార్కెట్లలో పెద్ద సునామీని సృష్టించటానికి దారితీస్తోంది. ఈ క్రమంలో అమెరికా సంస్థ చేసిన ఆరోపణలను అదానీ గ్రూప్ తిప్పికొట్టింది. హిండెన్‌బర్గ్ ఆరోపణలు పూర్తిగా హానికరమైవని, తప్పుదోవ పట్టిస్తున్నవి, మానిప్యులేటివ్ అంటూ కొట్టిపారేసింది. వాస్తవానికి 2023 మార్చిలో గౌరవనీయమైన సుప్రీం కోర్ట్ క్షుణ్ణంగా పరిశోధించి, కొట్టివేసిన కొన్ని ఆరోపణలను హిండెన్‌బర్గ్ తిరిగి రీసైక్లింగ్ చేసిందంటూ అదానీ గ్రూప్ పేర్కొంది. తమ విదేశీ హోల్డింగ్ నిర్మాణం పూర్తిగా పారదర్శకంగా ఉన్నాయని అదానీ గ్రూప్ ప్రతినిధి నేడు ప్రకటించారు. అలాగే వివరాలను పబ్లిక్ డాక్యుమెంట్లలో క్రమం తప్పకుండా వెల్లడిస్తారని పేర్కొన్నారు. 2007 నుంచి



2008 వరకు అదానీ పవర్‌లో 3 i ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌కు నామినీ డైరెక్టర్‌గా, ఆ తర్వాత 2017 వరకు అదానీ ఎంటర్‌ప్రైజెస్ డైరెక్టర్‌గా పనిచేసిన అనిల్ అహుజాకు హిండెన్‌బర్గ్ నివేదికలో పేర్కొన్న సమస్యలు లేదా వ్యక్తులతో ప్రస్తుత వాణిజ్య సంబంధాలు లేవని కంపెనీ ప్రతినిధి స్పష్టం చేశారు. హిండెన్‌బర్గ్ తాజా ఆరోపణలు.. ఆగస్టు 10న విడుదల చేసిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్‌లో అదానీ మనీ సిఫనింగ్ కుంభకోణంలో ప్రమేయం ఉన్న అస్పష్టమైన ఆఫ్‌షోర్ సంస్థల్లో సెబీ చైర్‌పర్సన్ మాదాబి పూరీ బుచ్, ఆమె భర్త వాటాలు కలిగి ఉన్నారని విజిల్‌బ్లోయర్ పత్రాలు వెల్లడించాయని ఆరోపించింది. వారు బెర్ముడా, మారిషస్‌లో ఉన్న ఈ నిధులను గౌతమ్ అదానీ అన్నయ్య వినోద్ అదానీ నియంత్రిస్తున్నారని, నిధులను తారుమారు చేయడానికి, అదానీ లిస్టెడ్ కంపెనీల్లో స్టాక్ ధరలను పెంచడానికి ఉపయోగించారని నివేదించింది. ఈ ఆరోపణలపై మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పూరీ బుచ్, ఆమె భర్త హిండెన్‌బర్గ్ నివేదికలో పేర్కొన్న నిధుల్లో తమకు సీక్రెట్ వాటాలు ఏమీ లేవని తేల్చిచెప్పారు. అలాగే పూర్తి పారదర్శకతను నిర్ధారించడానికి తగిన సమయంలో వివరణాత్మక ప్రకటనను విడుదల చేస్తామని వారు పేర్కొన్నారు.

## హైదరాబాద్ రియల్టీపై నివేదిక.. దేశంలో 2వ ఖరీదైన రెసిడెన్షియల్ మార్కెట్




దేశంలోని అగ్రగామి రియల్టీ మార్కెట్లలో హైదరాబాద్ ఒకటిగా కొనసాగుతోంది. ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు సైతం తమ పెట్టుబడులను నగరానికి తరలిస్తున్న వేళ ఇక్కడి ప్రాపర్టీల ధరలు భారీగా పెరుగుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. భారతదేశంలో అత్యంత ఖరీదైన రెసిడెన్షియల్ మార్కెట్లలో హైదరాబాద్ రెండో స్థానంలో ఉందని నైట్ ఫ్రాంక్ ఇండియా తన తాజా అఫర్డబిలిటీ ఇండెక్స్ నివేదికలో వెల్లడించింది. ఈ క్రమంలో ఈఎంఐ ఆదాయ నిష్పత్తి 30 శాతం వద్ద 2024 ఆర్థిక సంవత్సరంలో నిలిచింది. దేశంలోని మొదటి ఎనిమిది నగరాల్లో అహ్మదాబాద్ అత్యంత సరసమైన గృహాల మార్కెట్‌గా తొలిస్థానంలో 21 శాతం నిష్పత్తితో కొనసాగుతోంది. గడచిన కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ అఫర్డబిలిటీ సూచిక గణనీయమైన మార్పులను చూసింది. 2010లో ఈ నిష్పత్తి 47 శాతంగా ఉండేది. గృహ కొనుగోలుదారుల డిమాండ్, విక్రయాల ఊపును నిలబెట్టడానికి స్థిరమైన అఫర్డబిలిటీ అవసరమని నైట్ ఫ్రాంక్ ఇండియా ఛైర్మన్, ఎండీ శిశిర్ బైజాల్ పేర్కొన్నారు. ఇది దేశానికి కీలకమైన ఆర్థిక చోదకంగా పని చేస్తుందని అన్నారు. ఆదాయ స్థాయిలు పెరగడంతో పాటు ఆర్థిక వృద్ధి బలపడడం తుది వినియోగదారుల ఆర్థిక విశ్వాసం గణనీయంగా బలపడుతుందని చెప్పారు. ఈ క్రమంలో 2025 ఆర్థిక సంవత్సరానికి రిజర్వు బ్యాంక్ భారత జీడీపీ వృద్ధి రేటు ఆరోగ్యకరంగా 7.2 శాతం వద్ద ఉంటుందని అంచనాలతో పాటు స్థిరమైన వడ్డీ రేటు దృష్టాంతంలో, ఆదాయం అఫర్డబిలిటీ స్థాయిలు 2024లో గృహ కొనుగోలుదారుల డిమాండ్‌కు మద్దతునిస్తాయని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ రియల్టీ ధరల పెరుగుదలను గమనిస్తే.. 2010లో నగరంలో చదరపు అడుగు వెయిటెడ్ సగటు ధర రూ.2,728గా ఉందని, 2019లో రూ.4,500కి పెరిగినట్లు నివేదిక హైలైట్ చేసింది. ఇవి 2024 మొదటి అర్ధభాగం నాటికి ధరలు క్రమంగా రూ.5,681కి పెరిగినట్లు నివేదించింది

# టాప్-10లో ఎనిమిది సంస్థల ఎం-క్యాప్ రూ.1.66 లక్షల కోట్లు లాస్.. రిలయన్స్ ఎల్ఐసీలకు భారీ నష్టం..!

గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ–30లో టాప్–10 సంస్థల్లో ఎనిమిది సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,66,954.07 కోట్లు హరించుకుపోయింది. వాటిలో రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) భారీగా నష్టపోయాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ గతవారం 1,276.04 పాయింట్లు (1.57 శాతం) పతనమైంది రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.33,930.56 కోట్లు నష్టపోయి రూ.19,94,765.01 కోట్లకు చేరుకున్నది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం–క్యాప్ రూ.30,674.24 కోట్ల పతనంతో రూ.7,17,001.74 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం–క్యాప్ రూ.21,151.33 కోట్ల నష్టంతో రూ.7,35,566.52 కోట్ల వద్ద ముగిసింది. ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ ఎం–క్యాప్ రూ.20,973.19 కోట్ల నష్టంతో రూ.7,35,277.28




కోట్లకు చేరుకున్నది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.19,157.77 కోట్లు పతనమై రూ.15,30,469.11 కోట్లకు పరిమితమైంది. భారతీ ఎయిర్ టెల్ ఎం–క్యాప్ రూ.16,993.56 కోట్ల నష్టంతో రూ.8,33,396.32 కోట్లకు చేరుకున్నది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం–క్యాప్ రూ.16,975.55 కోట్లు కోల్పోయి రూ.8,25,201.23 కోట్ల వద్ద ముగిసింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.7,095.87 కోట్లు పతనమై రూ.12,56,505.53 కోట్లకు చేరుకున్నది. మరోవైపు, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం–క్యాప్ రూ.12,946.24 కోట్ల వృద్ధితో రూ.6,45,808.65 కోట్ల వద్ద నిలిచింది. ఐటీసీ ఎం–క్యాప్ రూ.8,406.26 కోట్ల లబ్ధితో రూ.6,19,829.37 కోట్లకు పెరిగింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్ -10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగుతున్నది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీయ స్టేట్ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎల్ఐసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ నిలిచాయి.

# భారత మాజీ కెప్టెన్‌పై చీటింగ్ కేసు.. గడువు విధించిన బీసీసీఐ

భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఐపీఎల్ కెరీర్‌పై చర్చ నడుస్తున్న సమయంలో అభిమానులకు ఓ షాకింగ్ న్యూస్. మహీ భాయ్‌పై రూ.15 కోట్ల చీటింగ్ కేసు నమోదైంది. దాంతో, ఈ కేసుపై అభిప్రాయం తెలపాల్సిందిగా ఆదివారం భారత క్రికెట్ నియంత్రణ మండలి మహీ భాయ్‌ను కోరింది. బీసీసీఐకి చెందిన ఎథిక్స్ కమిటీ ధోనీకి ఆగస్టు 30వ తేదీ వరకూ గడువు విధించింది. ఉత్తరప్రదేశ్‌లోని అమేథికి చెందిన రాజేశ్ కుమార్ మౌర్య అనే వ్యక్తి ధోనీ తనను రూ. 15 కోట్లు మోసగించాడని బీసీసీఐకి ఫిర్యాదు చేశాడు. బీసీసీఐ ఎథిక్స్ కమిటీ నిబంధన 36 కింద ఆ కేసును రిజిష్టర్ చేసుకుంది. మిహిరా దివాకర్ అనే వ్యక్తిపై ధోనీ పెట్టిన రూ.15 కోట్ల స్కామ్ కేసుకు దీనికి సంబంధం ఉంది. దాంతో, మహీని రాజేశ్ కుమార్ నమోదు చేసిన ఫిర్యాదుపై స్పందించాల్సింది బీసీసీఐ కోరింది.




**క్రికెట్ అకాడమీ పేరుతో..**

ధోనీ పేరుతో క్రికెట్ అకాడమీ నడిపేందుకు అర్కా స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ 2021లో మహీతో ఒప్పందం చేసుకుంది. అయితే.. అగ్రిమెంట్ ప్రకారం ధోనీకి రావాల్సిన డబ్బును అర్కా కంపెనీ యజమాని సౌమ్యా దాస్ ఇవ్వలేదు. భారత మాజీ సారథికి అతడు దాదాపు రూ.15 కోట్లు టోకరా వేశాడు. దాంతో, ధోనీ రాంచీ సివిల్ కోర్టులో సౌమ్యాపై కేసు వేశాడు. ఇప్పుడు రాజేశ్ కుమార్ ధోనీనే తమను మోసం చేశాడంటూ బీసీసీఐకి ఫిర్యాదు చేయడం గమనార్హం. ఐపీఎల్ 17వ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీ నుంచి వైదొలిగిన ధోనీ ఫినిషర్‌గా అదరగొట్టాడు. అయితే.. ఐపీఎల్‌కు వీడ్కోలు పలుకుతాడనే వార్తల నేపథ్యంలో 18వ సీజన్‌లో మహీ ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. వచ్చే ఏడాది ఐపీఎల్ మెగా వేలం ఉంది. అందుకని ధోనీని అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా కొనసాగించాలా? అనే విషయమై సీఎస్కే యాజమాన్యం తర్జనభర్జన పడుతోంది.

# 10 గంటల్లో 4.6కిలోలు బరువు తగ్గేందుకు రాత్రంతా కష్టపడ్డ రెజ్లర్ అమన్

పారిస్: యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్ కాంస్య పతక విజయం వెనుక అలుపెరుగని కృషి దాగున్నది. పారిస్ ఒలింపిక్స్‌లో ఎలాగైనా పతకం సాధించాలన్న కసితో వచ్చిన అమన్ అనుకున్నది సాధించాడు. ఈ క్రమంలో 10 గంటల వ్యవధిలో ఏకంగా 4.6 కిలోల శరీర బరువు కోల్పోయి కాంస్య పతక పోరుకు సిద్ధమయ్యాడు. జపాన్ రెజ్లర్, స్వర్ణ పతక విజేత రెయి హిగుచి చేతిలో సెమీస్‌లో ఓడిన తర్వాత అమన్ బరువు 61.5 కిలోలకు చేరుకుంది. శుక్రవారం కాంస్య బౌట్(57కిలోల)లో పోటీపడాలంటే 4.6కిలోల బరువు తగ్గాలి. సమయం చూస్తే బరువు కొలిచేందుకు 10 గంటలు మాత్రమే మిగిలుంది. ఇక్కడే కోచ్‌లు జగ్మందర్‌సింగ్, వీరేందర్ దహియా.. సెహ్రావత్‌తో కలిసి రాత్రంతా నిద్రలేకుండా శ్రమించారు. ఇప్పటికే



స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ 100 గ్రాముల ఉదంతం కండ్ల ముందు కనిపిస్తున్న వేళ మరో పతకాన్ని విడిచిపెట్టుకునేందుకు సిద్ధంగా లేని భారత బృందం ఆ దిశగా ముందుకు సాగింది. సాయంత్రం 6.30(పారిస్ టైమ్)కు బౌట్ ముగిసిన తర్వాత అమన్ 'మిషన్ వెయిట్‌లాస్' మొదలైంది. తొలుత గంటన్నర పాటు మ్యాట్‌పై యువ రెజ్లర్ కుస్తీ ప్రాక్టీస్ చేశాడు. ఆ తర్వాత వేడి నీటితో గంటన్నర స్నానం చేశాడు. రాత్రి 12.30 గంటల సమయంలో జిమ్‌లో నాన్‌స్టాప్‌గా గంట పాటు ట్రెడ్‌మిల్‌పై పరిగెత్తాడు. దీంతో వచ్చే చెమట ద్వారా బరువు కోల్పోయే అవకాశముంటుంది. 30 నిమిషాల విరామం తర్వాత ఐదేసి నిమిషాల చొప్పున ఐదు సెషన్ల పాటు సోనా బాత్ చేశాడు. లాస్ట్ సెషన్ అయిపోయే సరికి ఇంకా 900 గ్రాములు అధికంగా ఉన్నా డు. కొద్దిసేపు మసాజ్ తర్వాత జాగింగ్, 15 నిమిషాల రన్‌తో అమన్..బరువు ఉదయం 4.30 గంటలకు సరిగ్గా 56.9కిలోలకు చేరుకోవడంతో కోచ్‌లు ఊపిరి పీల్చుకున్నారు

## స్పోర్ట్స్

# పోలార్డ్ సిక్సర్ల వర్షం.. బలైన స్టార్ బౌలర్ ఎవరంటే..?



టీ20ల్లో రికార్డుల వీరుడిగా పేరొందిన వెస్టిండీస్ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్ మళ్లీ రెచ్చిపోయాడు. ఇంగ్లండ్‌లో జరుగుతున్న హండ్రెడ్ లీగ్‌లో ఈ విధ్వంసక ఆటగాడు సిక్సర్ల వర్షం కురిపిస్తున్నాడు. సదర్న్ బ్రేవ్ జట్టుకు ఆడుతున్న పొలార్డ్ ట్రెంట్ రాకెట్స్ బౌలర్లను ఉతికేశాడు. అతడి ధాటికి ఫేమస్ స్పిన్నర్ రషీద్ ఖాన్ బలయ్యాడు. రషీద్ ఓవర్లో మరింత చెలరేగిన కరీబియన్ హిట్టర్ ఒకటి కాదు రెండు కాదు వరుసగా ఐదు సిక్సర్లు బాదాడు. 23 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సర్లతో 45 రన్స్ కొట్టాడు. దాంతో, సదర్న్ జట్టు 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. పొలార్డ్ విధ్వంసంతో సదర్న్ జట్టు పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లింది. సదర్న్ జట్టుకు కీలకమైన ఆ మ్యాచ్‌లో పొలార్డ్ వీరవిహారం చేశాడు. 127 పరుగుల ఛేదనలో 78కే 6 వికెట్లు పడిన దశలో పొలార్డ్ ఉగ్రరూపం దాల్చాడు. రషీద్‌ను టార్గెట్ చేసిన అతడు ఒకే ఓవర్లో ఐదు సిక్సర్లతో , 30 పరుగులు పిండుకున్నాడు. పొలార్డ్‌ను ఎలా నిలువరించాలో తెలియక రషీద్ తెల్లముఖం వేసుకున్నాడు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. సుదీర్ఘ ఐపీఎల్ కెరీర్‌కు 2023లో వీడ్కోలు పలికిన పొలార్డ్ ప్రస్తుతం ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ కోచ్‌గా కొనసాగుతున్నాడు.


MOVIES TIME

సోమవారం 12,ఆగష్టు,2024

తరంగాలు
Tharangalu Daily News Paper

## డబుల్ యాక్షన్ గ్యారంటీ

రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన పాన్ ఇండియా చిత్రం 'డబుల్ ఇస్మార్ట్' ఈ నెల 15న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. 'ఇస్మార్ట్ శంకర్' మాస్‌ను మెప్పించడంతో ఈ సీక్వెల్‌పై ఇప్పటికే అభిమానుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. 'ఏ' సర్టిఫికెట్ లభించింది. ఇంటెన్స్ యాక్షన్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో చిత్రాన్ని తీర్చిదిద్దామని, ఓల్డ్‌సిటీ శంకర్‌గా హీరో రామ్ యాక్షన్ మరో స్థాయిలో ఉంటుందని, ఇంటర్వెల్ బ్యాంగ్‌తో పాటు ట్లైమాక్స్ ఘట్టాలు ఎవరూ ఊహించని రీతిలో సాగుతాయని మేకర్స్ తెలిపారు. రామ్, కావ్యథాపర్ మధ్య రొమాంటిక్ కెమిస్ట్రీ స్పెషల్ అట్రాక్షన్‌గా ఉంటుందని, మణిశర్మ కంపోజ్ చేసిన పాటలు ఇప్పటికే పాపులర్ అయ్యాయని చిత్ర బృందం పేర్కొంది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నది. పూరి జగన్నాథ్, ఛార్మికౌర్ నిర్మించారు.






## వరుణ్ తేజ్ మట్కా కింగ్ వాసు లుక్ అదిరింది..

టాలీవుడ్ హీరో వరుణ్ తేజ్ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతోన్న మట్కా ( Matka ). ఈ చిత్రానికి పలాస 1978 ఫేం కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్నుడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా నుంచి అదిరిపోయే లుక్ షేర్ చేశారు. కమాండ్ చేసేందుకు, జయించేందుకు ఇక్కడ ఉన్నాడు.. మట్కా కింగ్ వాసును కలవండి.. అంటూ షేర్ చేసిన తాజా పోస్టర్‌లో వరుణ్ తేజ్ చేతిలో సిగరెట్ పట్టుకుని కనిపిస్తుండగా.. టేబుల్‌పై ఓ వైపు పిస్తోల్, మరోవైపు డబ్బు కనిపిస్తున్నుయి. ఇప్పటికే ప్రొడక్షన్ టీం 1980 బ్యాక్‌డ్రాప్ వైజాగ్ లొకేషన్స్‌ను రీక్రియేట్ చేసిన స్పెషల్ గ్లింప్స్ వీడియో షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన మట్కా టైటిల్ టీజర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతూ సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. వరుణ్ తేజ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ నాలుగు డిఫరెంట్ గెటప్స్‌లో కనిపించబోతున్నాడట.

## పవన్ కల్యాణ్ బ్యాక్ టు సెట్స్..

### ఓజీ షూట్ డేట్ ఫిక్సయినట్టే..?

టాలీవుడ్ యాక్టర్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎంగా అభివృద్ధి పనులపై ఫోకస్ పెట్టారని తెలిసిందే. అభిమానులు మాత్రం సినిమాల అప్‌డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. సెప్టెంబర్ 2న పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ట్రీట్ ఇవ్వనున్నాడన్న ఇప్పటికే ఓ వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. సుజిత్ దర్శకత్వంలో నటిస్తోన్న ఓజీ మేకింగ్ వీడియోను రిలీజ్ చేయబోతున్నారని వార్తలు తెరపైకి వచ్చాయి. కాగా ఇప్పుడు పవన్ కల్యాణ్ ఓజీ షూట్‌లో జాయిన్ టైం గురించి మరో అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం పవన్ కల్యాణ్ తన పుట్టినరోజు తర్వాత ఓజీ చిత్రీకరణను పూర్తి చేసేందుకు తన కాల్షీట్లు కేటాయించనున్నాడన్న వార్త ఒకటి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే సెప్టెంబర్ 3 నుంచే పవన్ కల్యాణ్ ఓజీ సెట్స్‌లో జాయిన్ కాబోతున్నాడట. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదే నిజమైతే అభిమానులకు పండగే అని చెప్పాలి. మరోవైపు పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న హరిహరవీరమల్లు, ఉస్తాద్ భగత్ సింగ్ కొత్త పోస్టర్లను కూడా బర్త్ డే సందర్భంగా విడుదల చేసే ప్లాన్ చేస్తున్నట్టు ఇన్ సైడ్ టాక్. కాగా పవన్ కల్యాణ్‌కు గ్రాండ్ సక్సెస్ అందించిన ల్యాండ్ మార్క్ మూవీ గబ్బర్ సింగ్ 4 వెర్షన్‌ను కూడా రీరిలీజ్ చేయబోతున్నారట. ఇదిలా ఉంటే మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన ఉస్తాద్‌భగత్ సింగ్ గ్లింప్స్‌తోపాటు ఓజీ Hungry cheetah వీడియోలు గూప్‌బంప్స్ తెప్పిస్తూ అభిమానులు ఆశించే అన్ని ఎలిమెంట్స్ ఉండబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేశాయి. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న హరిహరవీరమల్లు టీజర్ కూడా సినిమాపై అంచనాలు పెంచేస్తోంది.



## మాకు ఎంగేజ్‌మెంట్ అయిన 9 ఏండ్ల తర్వాత పెళ్లి చేసుకున్నాం: తాప్సీ

బాలీవుడ్ నటి తాప్సీ పన్ను రీసెంట్‌గా పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. డెన్మార్క్‌కు చెందిన మతియాస్ బో అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంది. అయితే పెళ్లి అనంతరం తన భర్త గురించి కానీ.. తన గురించి కానీ ఎక్కడ న్యూస్ రాలేదు. తాప్సీ కూడా అతడితో ఉన్న ఫొటోలను పోస్ట్ చేయలేదు. అయితే తన తాజా చిత్రం ఫిర్ ఆయీ హసీన్ దిల్రూబా నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఆగష్టు 09న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రీసెంట్‌గా ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తన రిలేషన్‌షిప్ గురించి అడుగగా.. తాప్సీ సమాధానమిస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది.తాప్సీ ఈ ఏడాది మార్చి 23న పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. అయితే తన ఎంగేజ్‌మెంట్ మాత్రం 9 ఏళ్ల క్రితమే అయినట్లు ప్రకటించింది. మతియాస్ బో ను నేను 11 ఏళ్ల ముందు కలిశాను. 1 ఇయర్ వరకు డేటింగ్‌లో ఉన్న తర్వాత మతియాస్ నాకు ప్రపోజ్ చేశాడు. అప్పుడే మేము ఎంగేజ్‌మెంట్ చేసుకున్నాం అయితే ఇన్ని సంవత్సరాలు మేము విడిపోకుండా ఉన్నామంటే అది ఇద్దరి మధ్య ఉన్న ప్రేమ వల్లనే. అయితే మా ఫస్ట్ డేట్‌కి దుబాయ్ వెళ్లామని చెప్పుకోచ్చింది. ఇక తాప్సీ భర్త విషయానికి వస్తే.. మథియాస్ బో డెన్మార్క్‌కు చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు. ఇతడు 2012 సమ్మర్ ఒలింపిక్స్‌లో రజతం సాధించాడు. అలాగే 2015 యూరోపియన్ గేమ్స్‌లో బంగారు పతక విజేత, 2012 మరియు 2017లో రెండుసార్లు యూరోపియన్ ఛాంపియన్‌గా ఒనిలిచాడు.






## మంగళవారం వస్తున్న నాని 'సరిపోదా శనివారం' ట్రైలర్

స్టార్ హీరో నాని ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం' నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తుండగా.. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్?గా నటిస్తుంది. తమిళ నటుడు ఎస్?జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ చిత్రం ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది తాజాగా ఈ మూవీ ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా ట్రైలర్‌ను ఆగష్టు 13న మంగళవారం విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రంలో సాయికుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక 'అంటే సుందరానికి' సినిమా తర్వాత నాని – వివేక్ కాంబో రిపీట్ అవుతుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాలో ఎస్?జే సూర్య ఓ క్రూరమైన పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**